




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 16-10-2025 పేజీలు: 20


## డ్రగ్స్ విముక్తికి ఈగల్ టీమ్స్




## షీ టీమ్స్ నిరంతర నిఘా



■ నగర పరిశుభ్రత, సుందరీకరణ, అభివృద్ధే ప్రాధాన్యంగా జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ ■ బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారవేస్తే కఠిన చర్యలు, జరిమానాలు ■పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కు ప్రజా సహకారమే ముఖ్యభూమిక : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ, అభివృద్ధే ప్రాధాన్యంగా మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారవేసే వారిని


6 లో


గూగుల్ డేటా సెంటర్ రాకతో

## జోష్

➪ గూగుల్ పెట్టుబడులపై చంద్రబాబు ఆసక్తికర ట్వీట్

➪ వైజాగ్ పేరులో ఉన్న జి అక్షరంతో గూగుల్ లోగో

➪15 బిలియన్ డాలర్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్




**విశాఖ సిటీ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్:** విశాఖపట్నానికి గూగుల్ డేటా సెంటర్ రావడంతో దేశవ్యాప్తంగా క్షణాల్లో ప్రచారంలోకి వచ్చింది. గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం కుదుర్చుకున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంచి జోష్ లో ఉంది.


తరువాయి 2లో


## సర్టిఫికేట్ల పేరుతో బాదుడే..బాదుడు!!


2వ పేజీలో





➤ అవినీతి కంపు కొడుతున్న పోలీస్ స్టేషన్ లు..! ➤ సర్టిఫికెట్ల జారీకి భారీ లంచాలు..! ➤ ప్రతి పోలీస్ స్టేషన్లో అదే పరిస్థితి ➤ ఒక్కో పనికి ఒక్కో రేట్ ఫిక్స్ చేసిన పోలీసులు..! ➤ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న పోలీస్ స్టేషన్ లు ➤ స్పెషల్ బ్రాంచ్ అధికారుల తీరు అదే..! ➤ వెరిఫికేషన్ల పేరుతో బాధితలకు చుక్కలు..!! ➤ నేరుగా సీపీ బాధితులను అడిగి తెలుసు కుంటే..వెలుగు చూడనున్న నిజాలు ➤ ఇప్పటికైనా సిపి చర్యలు తీసుకోవాలని పలువురి వినతి

విద్యుత్ రంగంలో

## ఆవిష్కరణలకు హ్యాకథాన్



ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) స్థాపించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండే షన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు "హ్యాకప్ హ్యాకథాన్"ను నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.


(తరువాయి 2వ పేజీలో)


## నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య..!




● అక్కయ్య పాలెం నందగిరి నగర్ లో ఘటన ● హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధంగా అనుమానాలు

● కిరాతకంగా పీక కోసి హత్య చేసిన నిందితుడు ● కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఫోర్త్ టౌన్ పోలీసులు

## సింహాద్రుడి హుండీ ఆదాయం రూ.2.82 కోట్లు



❑ ఈవో సమక్షంలో హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** సింహాచలం సింహాద్రి అప్పన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపును బుధవారం సింహగిరి పై అధికారులు నిర్వహించారు.


(తరువాయి 2వ పేజీలో)

## డ్రగ్స్ విముక్తికి ఈగల్ టీమ్స్

**విశాఖ సిటీ, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** విద్యార్థులను వ్యసనాల నుండి విముక్తి కలిగించడానికి ఈగల్ టీమ్స్ యేర్పాటు చెయ్యాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. నగరంలోని వ్యసనాల విముక్తి కేంద్రాలు డ్రగ్ వ్యసన విముక్తికోసం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సమావేశమందిరంలో నాకోర్డ్ మీటింగ్ బుధవారం జరిగింది. ఈ కో- ఆర్డినేషన్ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో గంజాయి మరియు ఇతర సింథటిక్ డ్రగ్స్ రవాణా నిర్మూలించడం కోసం జరిగినట్లు తెలిపారు. నార్కో, ఇతర సింథటిక్ డ్రగ్స్ రవాణా పూర్తిగా నిర్వీర్యం చేయడం పై సమవేశంలో చర్చించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ టీమ్‌లు మరియు ఈగల్ క్లబ్‌ల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయం చేశారు.సీపీ నగరంలోని ఉన్న వ్యసన విముక్తి కేంద్రాలు డ్రగ్-వ్యసన విముక్తి కేంద్రాల పనితీరు పై, వాటి బలోపేతం పై చర్చించారు, అదేవిధంగా నగర రైల్వే స్టేషన్ల వద్ద లగేజీ స్కానింగ్ మిషన్ల ఏర్పాటు, నగరంలోని నిర్మానుష్య ప్రాంతాల వద్ద పొదలు తొలగింపు, తగు లైటింగ్ ఏర్పాటు, అనుమానిత ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు పై చర్చించి తగు కార్యాచరణ రూపొందించినట్లు సిపి తెలిపారు. జిల్లా రెవెన్యూ, పోలీసు, ఎన్.సి.బి, విద్యా, కస్టమ్స్, పోర్టు, రైల్వే, రోడ్.. ట్రాన్స్పోర్ట్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగంలో ఆవిష్కరణలకు హ్యాకథాన్

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు అందించగల స్టార్టప్ సంస్థలు ఈ హ్యాకథాన్‌లో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న సవాళ్లకు స్మార్ట్, డేటా ఆధారిత, ఆధునిక సాంకేతిక పరిష్కారాలను కనుగొనడం ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యమని వివరించారు.హ్యాకథాన్‌లో ఎంపికైన స్టార్టప్‌లు తమ పరిష్కారాలను రాష్ట్ర విద్యుత్ రంగ ప్రముఖుల సమక్షంలో ప్రదర్శించే అవకాశం పొందడంతోపాటు, విజేతలకు పైలట్ ప్రాజెక్టులు మరియు మూడు డిస్కామ్‌లలో పూర్తి స్థాయి ప్రాజెక్టులను అమలు చేసుకునే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. హ్యాకథాన్‌లో పరిష్కరించాల్సిన ప్రధాన సమస్యలను వివరించారు.

**ప్రమాదాలను ముందస్తుగా గుర్తించే వ్యవస్థ:**

డ్రోన్ ఆధారిత ఇన్‌స్పెక్షన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్లేషణల ద్వారా విద్యుత్ మౌలిక సదుపాయాల స్థితిని అంచనా వేసి, సమయపాలిత మరమ్మతులకు బదులుగా పరిస్థితి ఆధారిత సంరక్షణ విధానాన్ని ప్రవేశపెట్టడం.

**స్మార్ట్ మీటర్ డేటా విశ్లేషణ ద్వారా ఆదాయ సంరక్షణ:**

ప్రతి 15 నిమిషాలకు నమోదయ్యే స్మార్ట్ మీటర్ డేటాను విశ్లేషించి విద్యుత్ చౌర్యం, బిల్లింగ్ లోపాలు, రివెన్యూ లీకేజీలను గుర్తించేందుకు అనలిటిక్స్ పరిష్కారాల అభివృద్ధి.

**ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్ ప్రిడిక్షన్:**

స్మార్ట్ మీటర్ మరియు అవుటేజ్ డేటాను విశ్లేషించి ట్రాన్స్‌ఫార్మర్ పనితీరు, లోడింగ్, ఫాల్ట్ ప్యాటర్న్‌ల ఆధారంగా విఫలమయ్యే అవకాశాలను ముందుగానే గుర్తించడం.

**హైటెన్షన్ లైన్లలో ఇన్సులేటర్ వైఫల్యాల గుర్తింపు:**

థర్మల్, ఆప్టికల్, అల్ట్రావయొలెట్ లేదా అకౌస్టిక్ సెన్సింగ్ పద్ధతుల ద్వారా పగటి, రాత్రి సమయాల్లోనూ ఇన్సులేటర్ లోపాలను సురక్షితంగా గుర్తించే సాంకేతిక పరిష్కారాల అభివృద్ధి. విద్యుత్ రంగం మరియు ఇంధన పరివర్తనలో శిక్షణ, పరిశోధన, సాంకేతిక మార్పులను ముందుకు తీసుకువెళ్లేందుకు ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్థాపించిన సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ స్టార్టప్‌లకు సహకార వేదికగా వ్యవహరిస్తోందని సీఎండీ తెలిపారు. సుస్థిర సాంకేతిక అభివృద్ధికి మద్దతు ఇస్తున్న అంతర్జాతీయ సంస్థ క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ కూడా భాగస్వామ్య సంస్థగా ఈ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ హ్యాకథాన్‌ను ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్ మూడు డిస్కామ్‌లు సంయుక్తంగా నిర్వహించనున్నాయని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం, రిజిస్ట్రేషన్ కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అక్టోబర్ 22వ తేదీ రాత్రి 12 గంటల వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని, రాష్ట్రంలోని స్టార్టప్ సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ పృథ్వీతేజ్ పిలుపునిచ్చారు.

## సింహాద్రుడి హుండీ ఆదాయం రూ.2.82 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్( ఈవో ) వేంద్ర త్రినాథరావు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. భక్తులు వివిధ రూపంలో సమర్పించిన కానుకల రూపంలో 2,82,18,987 ఆదాయం వచ్చినట్లు ఈవో త్రినాథరావు తెలిపారు. దీంతో పాటు 79.100 గ్రాముల బంగారం, 13.750 కిలోల వెండి ఉన్నట్లు చెప్పారు.అలాగే 23 దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ, నాణేలు వచ్చినట్లు తెలియజేశారు. ఈ మొత్తం హుండీ ఆదాయం 44 రోజులకు సంబంధించినది అని వెల్లడించారు.

# సర్టిఫికెట్ల పేరుతో బాదుడే బాదుడు..?

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



సమాజంలో దొంగలు, దోపిడీ దారులను అడ్డుకోవాల్సిన పోలీసులే బరితెగిస్తున్నారు. కొందరు పోలీసులు లంచాలు తీసుకుంటూ ఆ శాఖ పరువును బజారుకు ఈడుస్తున్నారు. కొంతమంది చేస్తున్న తప్పులకు వేలాదిగా ఉన్న పోలీసులు తల వంచుకోవాల్సి పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నతాధికారుల ఆదేశాలు, హెచ్చరికలతో క్షేత్రస్థాయిలో పనిచేసేవారు భయంతో తీరు మార్చుకున్నా... అధికారి స్థాయిలో ఉన్నవారి వైఖరిలో పెద్దగా మార్పు రావడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా అవినీతికి పాల్పడటమే కాకుండా క్రిమినల్ కేసుల్లోనూ పోలీసుల ప్రమేయం వెలుగులోకి రావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కోర్టు ఆదేశాల అమలు, స్టేషన్ బెయిల్, ఎఫ్ఐఆర్లో పేరు తొలగింపు, కేసు నుంచి తప్పించేందుకు... ఇలా ఎక్కడ అదను దొరికితే అక్కడ దర్యాప్తు అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడి క్రిమినల్ కేసుల్లో ప్రమేయం కలిగి ఉంటున్నారు. బాధితులకు అండగా నిలిచి, వారి సమస్యలు తీర్చే వారే ఇలా చేస్తున్నారు. పోలీస్?స్టేషన్?కు వచ్చే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార భావంతో పని చేయాల్సిన పోలీసులు లంచాల మత్తులో జోగుతున్నారు. కొందరు కానిస్టేబుళ్ల నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు బాధితుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారు. బాధితులతో ముక్కు పిండి మరీ లంచాలు వసూలు చేస్తున్నారు.

**సర్టిఫికెట్ కావాలంటే ఖాకీలకు కాసులు ఇవ్వలసిందే..!**

విశాఖ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లో అవినీతికి అడ్డాగా మారాయి. చేతులు తడిపితే కానీ పనులు జరిగే పరిస్థితులు లేవు. ఒక్కో పనికి ఒక్కో రేటు అన్నట్లు ఫిక్స్ చేసి పోలీస్ స్టేషన్కు వచ్చి వారి నుంచి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన, ఏ కొత్త పోలీస్ కమిషనర్ వచ్చిన పరిస్థితులలో మార్పు రావడం లేదు. చాలామంది ప్రజలు ఫిర్యాదులు చేయడానికి పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఏదైనా సర్టిఫికెట్ కోసం పోలీస్ స్టేషన్కు వెళ్తే అక్కడ పోలీసు సిబ్బంది ప్రజలకు నరకం చూపిస్తున్నారు. డబ్బులు దండిగా ఇస్తే మాత్రం పనులు వెంటనే చేసి పెడుతున్నారు.వారికి డబ్బులు ఇవ్వకుండా రూల్స్ అంటూ మాట్లాడితే నెలలు తరబడి పోలీస్టేషన్ల చుట్టూ తిప్పిస్తున్నారు.

**డబ్బులు ఇస్తే గంటల వ్యవధిలో పనులు..?**

పోలీస్ స్టేషన్లో ఇటువంటి పని కావాలి అన్న వాళ్ళ డిమాండ్ మేరకు తగిన నగదు ఇస్తే గంటల వ్యవధిలో పనులు చేస్తున్నారని కొందరు బాధితులు చెబుతున్నారు. లేదంటే నెలల తరబడి తిరగలసిందే అంటున్నారు. రికామాండేషన్.. పైసలు ఇస్తే గంటల్లో ఎటువంటి విచారణ లేకుండా సర్టిఫికెట్లు ఇచ్చేస్తున్నారని తెలియజేస్తున్నారు. వారి డిమాండ్ మేరకు డబ్బులు ఇవ్వకపోతే నెలలు తరబడి స్టేషన్ల చుట్టూ తిరగలసిందే అని పేర్కొంటున్నారు. ఇన్స్పెక్టర్ రైటర్ కి లంచాలు ఇస్తే గంటలో సర్టికెట్లు.. లేకపోతే 5 నుండి 6 నెలలు వరకు తిరగలసిందేనని అంటున్నారు.

**సిటీ స్టేషన్ల పరిస్థితి మహా దారుణ..!!**

పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్లలో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. ఈ పోలీస్ స్టేషన్ లు నగర నడిబొడ్డులో ఉండటంతో ఎక్కువగా కేసులు వస్తూ ఉంటాయి. ఇందులో చాలావరకు సివిల్ కేసులే ఉంటాయి. సివిల్ కేసులలో కూడా పోలీసులు జోక్యం చేసుకొని మీరు పార్టీల వద్ద అడ్డగోలుగా దండుకుంటున్నారు. పాస్ పోర్టు,ఇంటి డాక్యుమెంట్,ఏదైన సంస్థల అగ్రిమెంట్లు ఏదైనా సరే.. డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నగరం నడిబొడ్డున ఉన్న నాలుగు స్టేషన్ లో ఈ అవినీతి జోరు గా సాగుతోందనే ప్రచారం జరుగుతుంది. మఫ్టీ లో ఉండే ఇన్స్పెక్టర్, రైటర్ లే రింగ్ మాస్టర్లు గా మారుతున్నారు. వీరి ఆధ్వర్యంలోనే అంతా కొనసాగుతుంది.

**నిలదీసి అడిగిన వారిపై కక్ష సాధింపు చర్యలు..!!**

ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే వారిపై పోలీసులు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. సీపీ పేరుతో కొందరు సిఐలు బెదిరిస్తున్నారు.

రూల్స్ మారాయి అని చెబుతున్నారు. ఆయా పోలీస్ స్టేషన్లలో 150 రూపాయలతో అవ్వాల్సిన పని రూ.5000 ల ఇస్తేనే అవ్వుతున్నట్లు తెలుస్తోంది ఈ పోలీసుల తీరు వల్ల నిరుపేదలకు పెద్ద కష్టం వచ్చినట్లు తెలుస్తోంది. స్పెషల్ బ్రాంచ్ పాస్ పోర్టు,డాక్యుమెంట్,షిప్ యార్డ్, నావల్ వేరఫికేషన్లో అయితే ప్రజల నుంచి భారీగా దండుకుంటున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చిన సరే పోలీసులు వదులుకోవడం లేదు. ప్రతి అవకాశాన్ని తమ కనుకూలంగా మార్చుకుంటూ ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు.

**సిపి దృష్టి సారించాలి..**

అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న పోలీస్ స్టేషన్ లపై సిపి దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. పెండింగ్ ఉన్న అప్లికేషన్లు క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు నేరుగా ఫోన్ చేసి అడిగితే అనేక స్టేషన్ల అవినీతి బాగోతం వెలుగులోకి వస్తుంది అంటున్నారు. స్పెషల్ బ్రాంచ్ పాస్ పోర్టు,డాక్యుమెంట్,షిప్ యార్డ్, నెవల్ వేరఫికేషన్లలో బాదుడిపై జనం ఆందోళన చెందుతున్నారు.పోలీసు శాఖకు ఇటువంటి అవినీతి అధికారుల వలన చెడ్డ పేరు వస్తుంది. పోలీస్ శాఖ లో పూర్తిగా ప్రక్షాళన చేపట్టి పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మరింతగా సేవలందించే సిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గూగుల్ డేటా సెంటర్ రాకతో..జోష్

(మొదటి పేజీ తరువాయి)

అదే జోష్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్స్ మీద ట్వీట్స్ చేస్తున్నారు. వైజాగ్ పేరులో ఉన్న జి అక్షరంలో గూగుల్ లోగోను అమర్చి బ్యాక్ గ్రౌండ్ లో సముద్రతీరాన్ని ఉంచి పోస్టర్ ను ప్రభుత్వం విడుదల చేసింది. విశాఖలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దిగ్గజ కంపెనీలు వస్తున్నందున విశాఖపట్నం రూపురేఖలు మారనున్నాయని ప్రభుత్వం చెప్పుకుంటుంది. విశాఖ పెట్టుబడిదారులకు స్వర్గధామం కానుందని ఎన్డీయే కూటమి ప్రగల్భాలు చేస్తుంది. దేశం చూపు అంతా వైజాగ్ వైపు ఉందని ప్రస్తుతం గ్లోబల్ ప్రచారం ఉంది. అందులో భాగమే వైజాగ్‌కు గూగుల్ అంటుంది కూటమి. సీఎం చంద్రబాబు వైజాగ్ పేరును, గూగుల్ లోగోను పోస్ట్ చేసి పెట్టుబడిదారుల చూపులు వైజాగ్ వెట్కపు మళ్ళించే ప్రయత్నంలో ఉన్నారు. గూగుల్ రాకతో అధికారంలో ఉన్న టిడిపి పార్టీ కార్యకర్తలు ప్రతిపక్ష వై ఎస్ ఆర్ పార్టీనీ పాతాళానికి తొక్కినంత ఆనందంలో సంబరాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే పాలవలస పరిసరాల ప్రాంత గ్రామాల కార్యకర్తలు ప్రజల సమీకరణాలు, మీటింగ్స్ తో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే మంత్రి లోకేశ్ పలు కంపెనీలకు శంకుస్థాపనలు చేయడంతో విశాఖ ముఖ చిత్రం మారిపోతుందని భుజాలు గజాలయ్యే పని చేస్తున్నామని చెబుతున్నారు. లక్షల ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకు వస్తాయని ఆశలు కల్పిస్తున్నారు. విశాఖ సిటీకి పరిమితం అయిన అభివృద్ధి ఇక పల్లెలకు విస్తరిస్తుందని చెప్పుకుంటున్నారు. అందులో భాగంగానే ఆనందపురం, పద్మనాభం మండలాలు తోపాటు భీమిలి, పెందుర్తి మండలాల్లో మిగిలి ఉన్న గ్రామాలను కూడా గ్రేటర్ విశాఖలో కలిపేందుకు ప్రణాళికలు శిద్ధమౌతున్నాయని చర్చలు జోరుగా కొనసాగిస్తున్నారు. పాలక వర్గం తీరు ఇలా ఉంటే అప్పుడే ఏముంది ముందుంది ముసళ్ల పండగ అంటూ ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు ఎద్దేవచేస్తున్నారు. డేటా సెంటర్ లో డేటా తప్పా ఉద్యోగాల కల్పన యేమి పెద్దగా ఉండదని పెదవి విరుస్తున్నారు. ఈ ప్రాంత భూములు కోళ్లగొట్టడానికి వస్తున్న కంపెనీలా అని వేచి చూడాలి. ప్రతి పక్షం ఆరోపణలకు చోటులేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

## నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ లో హత్యలకు హత్యాయత్నం లకు అడ్డగా మారుతుంది. రోజుకొక ఘటన తో నగరం ఉలిక్కిపడుతుంది. తాజాగా వివాహేతర సంబంధం ఓ మహిళ హత్యకు దారితీసింది.బహిరంగంగా నడి రోడ్డుపై నిందితుడు ఆ మహిళ గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న స్థానిక ఫోర్త్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ మృతదేహం పడి ఉన్న తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అక్కయ్య పాలెం నందగిరి నగర్ లో సంధ్యారాణి అనే మహిళ బుధవారం దారుణ హత్యకు గురైంది.నడిరోడ్డు పై నిందితుడు శ్రీనివాస్ ఈ హత్య చేసినట్లు తెలుస్తోంది.ఆ మహిళ కొన్నాళ్లుగా భర్తకు దూరంగా ఉంటుంది.ఆమెకు ఇద్దరు కవల పిల్లలు.తమ ఇంటి ముందు నివాసం ఉంటున్న శ్రీనివాస్ తో ఆమెకు పరిచయం ఏర్పడింది.ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. నిందితుడు శ్రీనివాస్ ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. ఆ అనుమానమే ఈ హత్యకు దారి తీసింది. మృతురాలి భర్త మణికంఠ,శ్రీకాకుళం లో ఆమె తండ్రి రిటైర్డ్ కానిస్టేబుల్.నిందితుడు ఇంటికి 10 మీటర్ల దూరంలోనే నడిరోడ్డుపై ఆమె గొంతు కోసి దారుణ హత్య కు పాల్పడ్డాడు.ఆమె ఇద్దరు కవల పిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. కన్న తల్లి లేకపోవడంతో ఇద్దరు కవల పిల్లలు ఇప్పుడు పరిస్థితి దారుణంగా మారింది.మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీ కి తరలించిన పోలీసులు దీనిపై కేసు నమోదు చేసిన ఫోర్త్ టౌన్ సిఐ విచారణ చేపట్టారు. నిందితుడు శ్రీనివాస్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# చెత్త సేకరణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

**-గృహాలు, అపార్ట్మెంట్ల నివాసితులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి**
**-జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్ .వి .నరేష్ కుమార్**



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి గృహము, అపార్ట్మెంట్ల నివాసితులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటింటి చెత్త సేకరణలో ప్రజలు అవగాహన కలిగి భాగస్వామ్యంతో విశాఖ నగర అభివృద్ధికి, పరిసరాల పరిశుభ్రత కు ,పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ ప్రజలకు బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ నిత్యం జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను సేకరిస్తూ క్లాప్ వాహనాల ద్వారా తరలించడం జరుగుతున్నదని , ఈ ప్రక్రియను మరింత సమర్ధవంతంగా నూరు శాతం నిర్వహించేందుకు జీవీఎంసీ నిరంతర చర్యలు చేపట్టిందన్నారు. నగరంలో నిత్యం 610 క్లాప్ వాహనాలు, 65 ఈ-ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడంతోపాటు 1100 డంపర్, కాంపాక్టర్ బిన్స్ సేకరణ తరలింపు ప్రక్రియ నిత్యం జీవీఎంసీ జరుపుతోందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి నిత్యం తమ ఇంటికి వచ్చే క్లాప్ వాహనాలకు సేకరించిన వ్యర్థాలను అందించాలని, లేదా దగ్గర్లో ఉన్న డంపర్ బిన్ను, కాంపాక్టర్ బిన్ లలో వ్యర్థాలను వేసి విశాఖ నగర పరిశుభ్రతకు సహకరించాలని ప్రధాన వైద్యాధికారి తెలిపారు.

**ప్రజలు ముఖ్యంగా చేయవలసినవి**

ప్రతి గృహము, అపార్ట్మెంట్ల నివాసితులు పచ్చ, నీలం, ఎరుపు రంగులు గల డస్ట్ బిన్లను కొనుగోలు చేసుకుని తడి, పొడి మరియు ప్రమాదకరమైన వ్యర్థాలను వేరుచేసి నిత్యం జీవీఎంసీ క్లాప్ వాహనాలకు అందించాలి.

ప్రతిరోజు ఉదయం మీ ఇంటి వద్దకు సేకరణకు వచ్చే వాహనానికి వ్యర్థాలను తప్పనిసరిగా అందించాలి .వ్యర్థాలు సేకరించే సమయాన్ని గమనించి ఆ సమయానికల్లా వ్యర్థాలను అందించాలి.

**పారిశుద్ధ్య కార్మికుల కృషికి గౌరవిస్తూ సహకరించాలి.**

ప్రజలు చేయకూడని పనులురోడ్లపై, కాలువలలో , ఫుట్పాతులపై ,బహిరంగ ప్రదేశాలలో , ఖాళీ స్థలాలలో వ్యర్థాలను పడవేయరాదు. మీ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను రాత్రిపూట బయట ఉంచరాదు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించరాదు. పశువుల వ్యర్థాలు, తడి వ్యర్థాలు ఇతరుల ఇళ్ల ముందు, పరిసరాలలో వేయరాదు. విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ జీవీఎంసీ కు సహకరించాలని ప్రధాన వైద్యాధికారి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్లు సకాలంలో పూర్తి చేయాలి



**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానించే రహదారులను నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తి చేయాలని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎంవి ప్రణబ్ గోపాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో భోగాపురం విమానాశ్రయం అనుసంధాన రహదారుల పనులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ అనుసంధాన రహదారుల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అనుకున్న సమయానికంటే ముందుగానే రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా జీవీఎంసీ తో సమన్వయం చేసుకుంటూ టి డి ఆర్ సత్వరం ఇవ్వవలసిన లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు..ప్రస్తుతం క్లియర్ గా ఉన్న మేరకు పెగ్ మార్కింగ్ చేసి పనులు ముందుకు తీసుకొని వెళ్ళాలని సూచించారు. అటవీశాఖకు చెందిన భూములున్న రహదారి మార్గాల్లో అనుమతులు వేగంగా వచ్చే విధంగా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. ఇకపై ఈ నిర్మాణాలకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని,అదేసమయంలో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్ ,కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు రామరాజు, రాంబాబు, సుధీర్, వరుణ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు

**- ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సిపిఆర్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం**




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** అత్యవసర సమయంలో కార్డియోపల్మనరీ రిససిటేషన్ సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె. అపరంజి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సిపిఆర్ చేసే విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. జాతీయ సేవా పథకం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యువత సిపిఆర్ విధానంపై అవగాహన పొందాలని తద్వారా వారు ఆపత్కాలంలో మరొకరిని రక్షించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం చొరవ తీసుకొని ప్రతి కళాశాల నుంచి విద్యార్థులకు ఈ అంశంలో శిక్షణ అందించే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేయడం పట్ల అభినందనలు తెలిపారు అనంతరం విద్యార్థులతో కలిసి సిపిఆర్ చేసి ఆపద్కాలంలో వ్యక్తుల ప్రాణాలు కాపాడుతాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ ఒక ప్రాణాన్ని రక్షించే సాధనంగా సిపిఆర్ నిలుస్తుందని చెప్పారు. ప్రతి విద్యార్థి ఇటువంటి అంశాలలో తగిన తర్ఫీదు అవగాహన పొందాలని సూచించారు. తద్వారా తమ చుట్టూ ఉన్న సమాజంలో ఉన్న వ్యక్తులను వారి ప్రాణాలను రక్షించడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు. ఇటీవల కాలంలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో యువత సిపిఆర్ చేసే విధానాన్ని నేర్చుకోవడం, స్వయంగా చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను రక్షించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అదేవిధంగా కేజీహెచ్ లో ఏయూ విద్యార్థులకు ఉపయుక్తంగా ఒక ప్రత్యేకమైన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ఆచార్య ఎస్. హరినాథ్ మాట్లాడుతూ సిపిఆర్ వారోత్స వాలలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఏయూ క్యాంపస్ లోని ఎనిమిది కళాశాల నుంచి విద్యార్థులను ఈ శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు శిక్షణ అందించి తద్వారా వారు మరింత మందికి దీనిని చేరువ చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. గుండు పోటు వచ్చిన సందర్భంలో, ప్రమాదాలు సంభవించి అత్యవసర సమయాలలో సిపిఆర్ చేయడం ఎంతో అవసరమని దీని ప్రాధాన్యత తెలుసుకొని యువత శిక్షణ పొందాలని సూచించారు. సిపిఆర్ వారోత్సవాలలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నవీన్, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య రాఘవరావు, ఆచార్య మేరీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులు సిపిఆర్ విధానం పై విద్యార్థులకు శిక్షణ అందించారు.

# స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



**భీమునిపట్నం, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సామాజిక కార్యక్రమాల్లో భాగంగా బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు భీమిలి మండల స్థాయిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం కార్యక్రమానికి భీమిలి తోటవీధి కల్యాణమండపంలో ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆర్థిక సహాయంతో సామూహిక సీమంతం కార్యక్రమానికి కావలసిన పట్టుచీర, గాజులు, పళ్ళు, తాంబూలం, మరియు ఇతర సామాగ్రి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సీడీపీఓ ఎం శ్రీదేవి,ఎం ఈ ఓ బాలామణి, డి ఆర్ డిఎ బీపీ శ్రీదేవి , ఐసీడీ ఎస్ ఏపీఎం. వెంకట లక్ష్మీ, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ గంటా.నూకరాజు,సూపర్ వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ యూ సెంటనరీ కి క్రికెట్ జట్లు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆ ధ్వర్యంలో ఏయూ క్యాంపస్ లో ఉన్న ఏ యూ గోల్డెన్ జూబ్లీ గ్రౌండ్ లో వివిధ కళాశాలల విద్యార్థులకు సెంటనరీ సెల బేషన్ క్రికెట్ టీంలు ఎంపిక జరుగుతుందని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్ విజయమోహన్ తెలిపారు. 15 న ఏయూ కాలేజ్ ఆ ఫ్ ఇంజనీరింగ్, 16 న ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కాలేజ్ ఆఫ్ లా, ఏయూ కాలే జ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్స్, ఐఏఎస్ఈ క్రికెట్టు జట్లు ఎంపిక ఉంటుందన్నారు. ఈ క ళాశాలల సెంటనరీ క్రికెట్ టీం లో పాల్గొనాలంటే తప్పని సరిగా ఆయా కళాశాలల జట్టు లలో ఎంపికలలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఈ ఎంపికలో బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్, ఉంటుందన్నారు. ఇక్కడ ఎంపికయిన క్రీడాకారులు ఏయ. నా నిర్వహించే సెంటనరీ క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# 10 వ వార్డు రక్షణ గోడకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**



**ఆరిలోవ, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు పరిధిలో గల హైవే రోడ్ లో ముస్లిం సంఘం సంబంధించిన రక్షణ గోడకు 18 లక్షల జీవీఎంసీ నిధులతో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంరం ఎమ్మెల్యే చేతుల మీదుగా కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి ,10 వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడుఅప్పలనాయుడు, బిజెపి అధ్యక్షులు దొంతల రమణ, వార్డు కార్యదర్శి వేముల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్లు చనుమోల్ శ్రీనివాసరావు , తోడిగంజి అప్పలనాయుడు అధికార ప్రతినిధి కర్రి వెంకట రామారావు, యూనిట్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బుగత తాతారావు, ముస్లిం సంఘం నాయకులు, జీవీఎంసీ అధికారులు,డీ ఈ,ఏఈ, ఆర్ ఐ, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం వైద్య కళాశాలలో "బాడీ వండర్స్" అనాటమీ ప్రదర్శన

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ జిమ్సర్ లోని అనాటమీ విభాగం, ప్రపంచ అనాటమీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బాడీ వండర్స్ పేరుతో అనాటమీ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించింది. జిమ్సర్ వైద్యకళాశాల లోని అనాటమీ మ్యూజియం ను పాఠశాలల విద్యార్థులకోసం తెరచి ఉంచారు. ఈ ప్రదర్శనలో మానవ అవయవ నమూనాలు, ప్రోసెక్షన్స్, 3డి మోడల్స్ ,శరీర వ్యవస్థలను ఆరు స్టేషన్లుగా విభజించి ప్రదర్శించారు, మానవ దేహన్ని డిసెక్షన్ చేయక ముందు మరియు తరువాత కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్య విద్యార్థులు తయారు చేసిన 3డి క్లే మోడల్స్, చార్ట్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన 500 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, సందర్శకులు పాల్గొన్నారు. విద్యార్థులు మానవ శరీర నిర్మాణంలోని విశిష్టతను గమనించి ఆశ్చర్యపోయారు. అనాటమీ విభాగం వైద్యులు అవయవ దానం ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అనాటమీ లేని మెడిసిన్ లేదు అన్న భావనను స్పష్టంగా చాటారు. ఈ కార్యక్రమానికి జిమ్సర్ ప్రో వైస్ చాన్సలర్ డా. బి.గీతాంజలి ప్రోత్సాహం అందించగా, డీన్ డా. ఎస్.పీ. రావు ప్రదర్శనను ప్రారంభించారు. అనాటమీ విభాగాధిపతి డా. ఎం.పి. పద్మిని, వైస్ ప్రిన్సిపల్ అకాడెమిక్స్ డా. రామణా రావు అనాటమీ అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## – నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య హెచ్చరిక





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 15: మేజర్ న్యూస్ :** నగరంలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలపై పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య హెచ్చరించారు. నిర్దేశించిన మేరకు పన్నులను వసూలు చేయాల్సిందేనని చెప్పారు.

ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై అడ్మిన్ కార్యదర్శుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సచివాలయాల వారీగా ఎంత మేర పన్నుల వసూళ్లు జరిగాయానే విషయాలపై ఆరా తీస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మొత్తంలో పన్నులను వసూలు చేసిన కార్యదర్శులను మందలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లను వేగవంతం చేసి, లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు.

ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ దినచర్య వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు అప్పలరాజు, వినోద్ కుమార్, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు : ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. విజయనగరం కస్పా స్కూల్ లో బుధవారం నిర్వహించిన బీసీ వసతి గృహాల సలహా సంఘం సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె బీసీ వసతి గృహాలలో ప్రవేశం పొందిన విద్యార్థుల సంఖ్యను ధృవీకరించి, ఇంకా ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు కల్పించే వసతి సౌకర్యాలు గురించి చర్చించారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బొర్రా సంతాప సభ




విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 15, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు ఏపీ యూడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షుడు బొర్రా వెంకట సత్యనారాయణ మృతికి ఏపీయూ డబ్ల్యూజే జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం బుధవారం విజయ నగరంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూని యన్ ప్రతినిధులు పలువురు జర్నలి స్టులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని మనం చేసుకుని నివాళులర్పించారు. సత్యనారాయణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా వ్యవస్థాపకులు సీనియర్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు దిమిలి అచ్యుతరావు సంతాప సభకు సీనియర్ జర్నలిస్టు సత్యనారాయణ మృతి పట్ల సంతాప సందేశాన్ని పంపించారు. ఆ సంతాప సందేశాన్ని సీనియర్ జర్నలిస్టు పంచాయతీ అప్పారావు సంతాప సభలో చదివి వినిపించారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పి ఎస్ ఎస్ వి ప్రసాద్ , జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర మహాపాత్రో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పంచాది అప్పారావు వేదుల సత్యనారాయణ కె జె శర్మ ,సముద్రాల నాగరాజు వివెంకే లక్ష్మణరావు లింగాల నరసింగరావు భరద్వాజ చక్రవర్తి బి.శంకరరావు జె శేషగిరి వైయస్ పంతులు రాజేష్ ఎం రవి విజయలక్ష్మి, సునీత రెడ్డి, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దుకాణాలపై ప్రత్యేక నిఘా

మద్యం అమ్మకాలు కేవలం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారానే జరగాలి

వేరే మార్గాల్లో మద్యం అమ్మకాలను నిర్వహిస్తే దుకాణాల నిర్వాహకులపై చర్యలు

మద్యం దుకాణాల నిర్వాహకుల సమావేశంలో ఎక్సైజ్ శాఖ సిఐ వెల్లడి



**పూసపాటిరేగ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మద్యం దుకాణదారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కాకుండా అక్రమ మార్గాల్లో మద్యాన్ని సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని భోగాపురం ఎక్సైజ్ సీఐ రవికుమార్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరిండెంట్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు భోగాపురం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో పోలీస్ అర్బన్, రూరల్ సీఐలు దుర్గాప్రసాద్, రామకృష్ణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ సరఫరా చేస్తున్న మద్యం నాణ్యత పై పూసపాటిరేగ, భాగాపురం మండలాల మద్యం దుకాణాల నిర్వాహకులకు సమావేశాన్ని భోగాపురం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ మద్యం దుకాణాలలో అమ్మకాలు నిర్వహిస్తున్న మద్యం సరఫరా పై ప్రత్యేక నిఘాను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ ఎక్సైజ్ యాప్ ద్వారా కాకుండా అక్రమ మార్గంలో మద్యాన్ని దుకాణదారులు సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా రవికుమార్ హెచ్చరించారు. అయితే లిక్కర్ బాటిల్ పైనే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఉంటుందని, బీరు బాటిల్ కు మాత్రం ఈ యాప్ లేని విషయాన్ని సిఐ రవికుమార్ పేర్కొన్నారు. అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహిస్తే దుకాణదారులపైనే బాధ్యులను చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా రవికుమార్ హెచ్చరించారు. ఇటువంటి వారిపై తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ స్పష్టం చేశారు.

## నాడు హైదరాబాద్... నేడు విశాఖ

# గూగుల్ రాకతో ఐటి రాజధానిగా విశాఖ

## – డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున



**చీపురుపల్లి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడంతో విశాఖపట్నం ఐటి రాజధానిగా మారనుందని డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్చనున్నారని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతుందని తెలిపారు. దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి కూడా లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని వివరించారు. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే వచ్చిన పెట్టుబడులు అధికమని వెల్లడించారు. ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని పేర్కొన్నారు. అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాంశాన్ని చేర్చనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనుందన్నారు.

**రాష్ట్రాభివృద్ధిలో మైలురాయి :** రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను విశాఖలో నిర్మించబోతున్నట్టు నాగార్జున తెలిపారు. ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయి అని పేర్కొన్నారు. సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ ను మార్గదర్శిగా ఎలా నిలిపారో నేడు ఏఐ, డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారని నాగార్జున తెలిపారు.




# రాబోయే జగనన్న పాలన కార్యకర్తల పాలనే

**- కింజరాపు కుటుంబంతో జిల్లా అభివృద్ధి శూన్యం**

**- వచ్చే ఎన్నికల్లో రామ్మోహన్ ఓటమే ధ్యేయంగా కలిసి పని చేద్దాం**

**: వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్**

**నరసన్నపేట, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ జగనన్న ఐదేళ్ల పాలన ఆంధ్రప్రదేశ్ కు స్వర్ణ యుగమని, అభివృద్ధి సంక్షేమము ప్రతి కుటుంబము కళ్ళ చూసిందని, ప్రస్తుత కూటమి సర్కార్ 18 నెలల కాలంలో కక్షలు, కార్పన్యాలతో ముందుకు సాగుతుందని, అభివృద్ధి సంక్షేమము పూర్తిగా మర్చిపోయారని, ప్రజలు కూటమి సర్కారుపై వ్యతిరేక భావంతో ఉన్నారని, రాబోయే మూడేళ్లు కళ్ళు మూసి తెరిచేలోగా గడిచి పోతాయని, ఎన్నికల సంవత్సరంలో ఉద్యోగులు పూర్తిగా ప్రభుత్వానికి సహకరించారని, ఉద్యోగులందరూ ప్రస్తుతం ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నారని, కూటమి సర్కార్ కూలడం ఖాయమని అన్నారు.

## రామ్మోహన్ని ఒడిద్దాం : ధర్మాన కృష్ణ దాస్

వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలంతా కలిసిమెలిసి పనిచేయాలని, కుల రాజకీయాలు పక్కన పెట్టి శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ జెండా అన్ని నియోజకవర్గాల్లో ఎగరవేయాలని సూచించారు. రాజకీయ అనుభవం గల తమ్మినేని సీతారాంను పార్లమెంట్ సభ్యులుగా గెలిపించేందుకు కృషి చేద్దామని, రామ్మోహన్ నాయుడు ఓడించేందుకు కలిసికట్టుగా పని చేద్దామని కార్యకర్తలకు చేశారు. కింజరాపు కుటుంబంతో జిల్లా అభివృద్ధి శూన్యమని,



వారిని ఓడించేందుకు ప్రతి కార్యకర్త కృతనిత్యయం తో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికలలో జగనన్న పాలనకు, కార్యకర్తల భాగస్వామ్య పాలనకు కృషి చేయాలని సూచించారు. వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాగతం కావాలని ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు .వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రభుత్వం వస్తే కార్యకర్తల ద్వారా పరిపాలన చేస్తామని వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారని మాజీ ఉపముఖ్యమంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. ఈ మేరకు నరసన్నపేట మండలంలోని దేవాది గ్రామంలో బుధవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అందుకే ప్రతి కార్యక్రమాన్ని కార్యకర్తలతో చేపడుతున్నామని తెలిపారు వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు కావున ప్రతి ఒక్కరూ సైనికుల వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సమన్వయకర్త మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం , యువ



నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఎంపీపీ అరంగి మురళీధర్ , జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న,నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు,నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబ్జీ , రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు , ఆల్ ఇండియా తూర్పు కాపు అధ్యక్షులు పతివాడ గిరీశ్వరం ,జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు అంపోలు సునీలత , వాకముల్ల చక్రధర్ , బుద్దల రాజశేఖర్,రమణ సాహు , నాగవంశం శ్రీనివాస్ , పెద్దిరెడ్ల రాము ,అరవల సుధాకర్ , బడ్డ శ్రీను , గొర్లె గోవింద , పాగోటి భరత్,నేతింటి సింహాచలం ,కుప్పిలి రాంకుమార్ , బబ్బోధి వినయ్ , దుళ్ల రమణ, యాబాజీ రమేష్, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్,మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్,సర్పంచ్లు మంతిన రాము, రాపర్తి ఎరికివాడు, ఎంపిటిసి రువ్వ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# గోరువాని చెరువుకు కొత్తనీరు

**- పూడికతీత జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం**

**- ప్రజా అవసరాల పనులు**

**: సర్పంచ్ శంకర్**



**నరసన్నపేట, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని స్థానిక సంత తోట వద్ద ఉన్న గోరువాని చెరువు వ్యర్థాలు తొలగింపు, పూడికతీత, జంగిల్ క్లియరెన్స్, చెరువుకు నీరు తెచ్చే పూడికతీత పనులను సర్పంచ్ బూరల్లి శంకర్ బుధవారం ప్రారంభించారు. రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు పుణ్యస్నానాలు చేస్తారని, స్వామి మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, స్థానిక ప్రజల అవసరాలు దృష్టిలో చెరువు పూడిక తీత పనులను, నిర్వహించేందుకు, చెరువులో మంచినీటి నింపేందుకు గ్రామపంచాయతీ సుమారు నాలుగు లక్షల రూపాయల కేటాయించిందని, ఈ మేరకు ఈ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. హనుమాన్ జంక్షన్ నుండి గోరువాని చెరువు వరకు ఉన్న కాలువలో చేరిన పూడికతీత పనులు, ప్రజా ఉపయోగం మేరకు చెరువు పరిసరాలను పరిశుభ్రపరచడం బుధవారం నుండి ప్రారంభిస్తున్నట్లు, స్థానికులు చెరువును కలుషితం చేయకుండా, వ్యర్థ పదార్థాలను చెరువులో వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సహకరించాలని ఉపసర్పంచ్ కృష్ణ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిన సతీష్, రఘుపాత్రుని శ్రీధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు, టిడిపి నాయకులు చిరంజీవి రావు, మేజర్ పంచాయతీ ఈవో ద్రాక్షాయిని పాల్గొన్నారు..

# 7 రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌లను స్వాధీనం

**- ముగ్గురు నిందితులు అరెస్ట్**

**శ్రీకాకుళం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతనాల కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, 7 రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు అని బుధవారం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు వివరాలు అదనపు ఎస్పి పి శ్రీనివాసరావు వెల్లడించారు. కేసు పూర్వాపరాలు:- తేదీ 14-10-2025 సాయంత్రం సుమారు 18:00 గంటల సమయంలో, శ్రీకాకుళం రూరల్ ఎస్సై గారికి వచ్చిన సమాచారం మేరకు, వారి సిబ్బంది అయిన ఏ.ఎస్.ఐ.ఎస్-1183, హెచ్ సి-1417, పీ సీ ఏస్2191, 2161, 2165 ల సహాయంతో, ఆమదాలవలస నుండి శ్రీకాకుళం వైపు రెండు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌లపై వస్తున్న ముగ్గురు ముద్దాయిలను దూసి జంక్షన్ వద్ద అరెస్ట్ చేశారు. ఈ పరిశీలనలో, వీరి వద్దనుండి మొత్తం 7 రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.కేసు విచారణలో భాగంగా ఏ1. దండు రిషివర్ధన్ విశాఖపట్నం కమిషనరేట్ పరిధిలోని పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో ఒక హత్య కేసు, పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక చీటింగ్ కేసు ఉన్నట్లు తెలిసింది.ఏ2. రాయిపల్లి వినోద్ - సాలూరు పోలీస్ స్టేషన్‌లో 5 సారా కేసులు, సాలూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 1 సారా కేసు, గంట్యాడ పోలీస్ స్టేషన్‌లో ఒక




డకాయిటీ కేసు, పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒక చీటింగ్ కేసు సహా మొత్తం 7 కేసులు ఉన్నట్లు నిర్ధారణైంది. ఇతనిపై సస్పెక్ట్ షీట్ కూడా ఉంది. అదనంగా, పార్వతీపురం జిల్లా కలెక్టర్ గారు ఇతని పై పీడీ యాక్ట్ కూడా అమలు చేసినట్లు తెలిసింది.ఏ3. చిట్టి సంతోష్ - కొత్తూరు పట్టణంలో సెకండ్ హ్యాండ్ బైక్ షోరూమ్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురు కలిసి బైక్‌లను దొంగతనం చేసి, నంబర్ ప్లేట్లు మార్చి, మోటార్‌సైకిళ్లను అమ్ముతూ ఉన్నట్లు విచారణలో తేలింది. మధ్యవర్తుల సమాచారం మేరకు, శ్రీకాకుళం రూరల్ ఎస్సై కే. రాము తన పోలీసు సిబ్బంది కలిసి ఈ మోటార్ సైకిళ్లను రికవరీ చేశారు. ప్రతిభకు ప్రశంస:ఈ కేసును చాకచక్యంగా ఛేదించినందుకు, అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు, శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద గారి పర్యవేక్షణలో, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో, చాకచక్యంగా పనిచేసిన రూరల్ ఎస్సై కే. రాము , కానిస్టేబుళ్లు బాబురావు, నారాయణరావు, సురేష్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి లను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, అభినందించారు.

# పొగాకు వాడకం వల్ల నష్టాలు పై విద్యార్థుల తో ర్యాలీ

**సంతబొమ్మాళి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పొగాకు వ్యతిరేక విద్యాసంస్థగా ప్రకటిస్తూ పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, ప్రధాన వీధులలో నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ వద్ద ముగిసింది. ర్యాలీలో ప్రధాన ఉపాధ్యాయులు,పాఠాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బలగ. వెంకట్రావు మాట్లాడుతూ, పొగాకు వినియోగం ప్రాణాంతకమని, ముఖ్యంగా యువత ఈ వ్యసనానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిగరెట్లు, గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు ఇతర అనేక వ్యాధులకు కారణమవుతాయని వివరించారు. పొగాకు వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ర్యాలీలో పాల్గొన్నవారు 'పొగాకు వద్దు, ఆరోగ్యం



ముఖ్యం' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో, పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేసి, పొగాకు రహిత సమాజం కోసం కృషి చేస్తామని అందరూ శపథం చేశారు.ఈ కార్యక్రమంలో తమ్మినేని చందనరావు,టి.జయరాం, శివప్రసాద్, ప్రసాదరావు, రామక్రిష్ణ, నాయుడు,దాలి నాయుడు, ప్రమీల అంజనీ బాయి తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా నిల్వ చేసిన గోడౌన్ లపై దాడులు..

➢మెరుపుదాడులను చేపట్టిన టాస్క్ ఫోర్స్
➢పలువురిపై కేసులు నమోదు
➢మందు గుండు సామాను స్వాధీనం
➢నిబంధనలు అత్రికమిస్తే అరదండలు తప్పవు : సీపీ డా.శంఖబ్రత బాగ్చి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

నిబంధనలకు విరుద్ధంగా నగరంలో ఎటువంటి లైసెన్స్ గాని, పర్మిషన్లు కానీ లేకుండా గోడౌన్ లలో అక్రమంగా నిల్వచేసిన మందు గుండు సామానుల యజమానులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు.బుధవారం నగరంలో పలు ప్రాంతాలలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ సీఐ తన సిబ్బందితో ఈ దాడులు చేపట్టారు.ఈ సందర్భంగా దీపావళి మందుగుండు తయారీ కేంద్రాలపై నగర వ్యాప్తముగా మెరుపు దాడులు కొనసాగాయి. ఉదయం 11.00 గంటల నుండి వారి సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించడం జరిగింది. ఈ మెరుపుదాడులలో న్యూపోర్ట్ పోలీసు స్టేషన్ పరిధిలో గల కొత్త దిబ్బపాలెం,ఆర్ హెచ్ కాలనీ కి చెందిన వడ్ర అప్పలరాజు వద్ద 40 వేల రూపాయల విలువైన సరుకు తో పాటు గాజువాక పోలీసు స్టేషన్ పరిధిలోని హై స్కూల్ రోడ్ ఏరియా లో నివాసం ఉంటున్న బొడ్డు గాంధీ వద్ద ఒక లక్ష రూపాయల విలువైన సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వలు కలిగి ఉన్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుంచి మొత్తం బాణసంచా సామాగ్రి, ముడి సరుకుని స్వాధీనపర్చుకొని,సదరు పోలీస్ స్టేషన్ లకు అప్పగించి, బాణసంచా సామాగ్రి ని పర్మిషన్ గాని లైసెన్స్ గాని లేకుండా కలిగి ఉన్న వ్యక్తులపై ఆయా పోలీసు స్టేషన్ లలో కేసులు నమోదు చేశారు.





**నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి**

రానున్న దీపావళి పండుగ సందర్భముగా బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు.నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు.నగరవాసులు వారివారి పరిసర ప్రాంతాలలో అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే అనుమానం ఉంటే నేరుగా డయల్ -100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచి ,అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని వెల్లడించారు.

# విద్యార్థులలో స్ఫూర్తి నింపిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం

– టిడిపి యువ నాయకులు గంటా రవితేజ – స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**మధురవాడ, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** కలలు కనండి, ఆ కలలను సాకారం చేసుకోండి అంటూ విద్యార్థి సమాజంలో, యువతలో నిరంతర స్ఫూర్తి నింపిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం అని భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంటా రవితేజ అన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ ఇస్రో నుండి భారతదేశానికి ఎస్.ఎస్.ఎల్.వి 3 స్వదేశీ ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్షంలోని పంపడం ద్వారా దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలిపి మిస్సైల్ మ్యాన్ గా కీర్తి గండించారని అన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి అబ్దుల్ కలాం విగ్రహానికి తమ సంస్థ ద్వారా ఏర్పాటు చేసామని, అబ్దుల్ కలాం ఆశయాలను, ఆలోచనలను విద్యార్థి సమాజానికి చేరువ చేయాలనే లక్ష్యంతో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ వెంకటరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జి అచ్యుతరావు, సభ్యులు నీలాపు అప్పలరెడ్డి, నాగోతి అప్పలరాజు, మొకర రవి, యార్లగడ్డ జీవన్ కుమార్, కర్రి నరేష్, కాకర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా ప్రపంచ కూచిపూడి దినోత్సవం

– 50 మంది విద్యార్థులతో నృత్య ప్రదర్శన



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** భారతీయ సంప్రదాయ కళల గొప్పతనాన్ని కొనియాడుతూ,పద్మభూషణ్ స్వర్గీయ వెంపటి చినసత్యం జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్ సోషల్ సైన్సెస్ విభాగం బుధవారం ప్రపంచ కూచిపూడి దినోత్సవంగా ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగానికి చెందిన సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొని, ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. సంప్రదాయ కూచిపూడి దుస్తుల్లో విద్యార్థులు ప్రఖ్యాత కూచిపూడి నృత్య రూపాలైన బ్రహ్మాంజలి, భామాకలాపం, తిల్లానా, కృష్ణ శబ్దం వంటి నృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విభాగం కోఆర్డినేటర్ డా. కె. మాల్యద కూచిపూడి నాట్యశైలిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుకు తీసుకెళ్లిన పద్మభూషణ్ వెంపటి చినసత్యం పాత్రను వివరించారు. కూచిపూడి నృత్యం ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి ప్రపంచమంతా ఎలా వ్యాపించిందో ఆమె వివరించారు.గీతం విశ్వవిద్యాలయం భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, ప్రదర్శన కళలలో విద్యార్థులకు అవగాహనను, అవకాశాలను కల్పించడంలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలకు నాట్య సంగీత మద్దతుగా డా. మాల్యదా, డా. ఆదిత్య, ఎ. శ్రీహరి, డా. లక్ష్మి సూర్య తేజ, డా. పి. నిర్మల్ హరీష్ మరియు ఆనంద్ గార్లు వోకల్, మృదంగం మరియు నట్టువాంగం వాయిద్యాలతో సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యురాలు టేకుమల్ల సీతారామస్వామి గారు ముఖ్య అతిథిగా హాజరై, కళా ప్రదర్శనలను ప్రశంసించారు. భారతీయ సంప్రదాయ కళలపై నేటి తరం దృష్టిని ఆకర్షించే ప్రయత్నానికి గీతం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రాధాన్యతను ఆమె అభినందించారు. ముఖ్య అతిథిని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ డా. సుష్మారాజ్ గారు, సీనియర్ అధ్యాపకురాలు డా. బి. నళిని ఘనంగా సత్కరించారు.

# ఉత్తరాంధ్ర శివాలయాల్లో కార్తీక మాస ఏర్పాట్లు...!

– దేవదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత ఆదేశాలు



**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్న్యూస్:** పవిత్ర కార్తీక మాసం ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం, అనకాపల్లి, పాడేరు జిల్లాలో ఉన్న శివాలయాల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత చెప్పారు. నెల రోజుల పాటు జరుగనున్న కార్తీక మాసోత్సవాల సందర్భంగా శివాలయాల్లో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి బుధవారం ఉప కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఉప కమిషనర్ సుజాత మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయాల్లో ప్రత్యేక క్యూ లైన్లు, వృద్ధులకు వీల్ చైర్స్,పిల్లలకు పాలు, బిస్కెట్లు అందజేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, ప్రసాదంను ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో రాజీ పడరాదని అధికారులు భక్తుల మన్ననలు పొందేందుకు కృషి చేయాలని తెలిపారు.ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని, లోటుపాట్లు జరగరాదన్నారు. శివాలయాలను మామిడి తోరణాలతో అలంకరించాలని, శివ నామం నిత్యం వినబడేలా మైక్ సెట్లు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆలయాల్లో రుద్రాభిషేకాలు, హోమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ప్రధాన శివాలయాల్లో గట్టి పోలీసు బందోబస్తు కూడా సోమవారాలు కార్తీక పౌర్ణమి రోజున ఏర్పాటు చేయాలన్నారు. శివాలయాల్లో ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఇందుకు విస్తృతమైన చర్యలు చేపట్టాలని ఎన్.సుజాత చెప్పారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి సహాయ కమిషనర్ డి.వి.వి ప్రసాదరావు ఉప కమిషనర్ కార్యాలయం సూపరింటెంట్ ఎస్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ నిరంతర నిఘా

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించేందుకు నగరంలో “షి” టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్సమెంట్ టీమ్స్) నిరంతర నిఘా తో పనిచేస్తున్నాయని, పరిసర పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. విశాఖ నగర పరిశుభ్రతకు, పర్యావరణానికి, సుందరీకరణకు, ఆహ్లాద వాతావరణానికి భంగం కలిగించేలా విశాఖ నగరంలో గల పలు వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాలు, నివాసితులు, సందర్శకులు బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో, రోడ్లు, ఫుట్పాతులపై తమ వ్యర్థాలను పారవేస్తూ పరిసరాలను నిత్యం అశుభ్రపరచడం జీవీఎంసీ గమనిస్తూ వాటి నియంత్రణకు ఇప్పటికే ఏర్పాటు చేసిన” షి టీమ్స్” ద్వారా ప్రత్యేక నిఘాను నగరమంతా ఏర్పాటు చేశామన్నారు. అలాగే బీచ్ పరిసరాల్లోనున్న వ్యాపారస్తులు బీచ్ కు వచ్చే సందర్శకులకు, విహారయాత్రికులకు అవగాహన కల్పించకుండా బీచ్ తీర ప్రాంతాల్లో వ్యర్థాలను పారవేసి పరిసరాలను, అశుభ్రపరుస్తూ సముద్ర జలాల కలుషితానికి కారకులవుతున్నారన్నారు. అందుకే జీవీఎంసీ నగరంలో ఏర్పాటుచేసిన షీ టీమ్స్ నిరంతర నిఘా ద్వారా అతిక్రమించి వ్యర్థాలను పారవేసే వ్యాపారస్తులను, వాణిజ్యసముదాయాలను గుర్తించి 1000/- రూపాయలు జరిమానా తో పాటు వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను, అలాగే కాలనీలలో, రోడ్లపై , బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో, ఫుట్పాతులపై వ్యర్థాలు పారవేసే వారిపై 500/- రూపాయలు జరిమానా విధింపు ప్రక్రియను చేపట్టామన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా నగరంలో గల పలు హోటల్లు, రెస్టారెంట్లు, ఆహారం విక్రయించే స్టాళ్లు, వంటశాలలు పై జీవీఎంసీ షీ టీమ్స్ తనిఖీలు నిర్వహించి అపరిశుభ్రమైన ఆహారాన్ని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీన పరుచుకుని జరిమానాలను విధించి, అతిక్రమించిన వ్యాపారాల లైసెన్సులను కూడా రద్దు చేయడం ఇప్పటికే జరుగుతోందన్నారు. ఆ దిశగా నగర పరిసరాల పరిశుభ్రతను మరింత పటిష్టపరిచేందుకు ఈ షీ టీమ్స్ నగరంలో నిరంతర నిఘా తో పరిశీలిస్తున్నాయన్నారు. విశాఖ నగరంలో అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు, అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమాలు జరుగబోవు నేపథ్యంలో మహా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరుస్తూ..., సుందరంగా, పచ్చదనం, విద్యుత్ కాంతులతో అందరినీ ఆకర్షించేలా తీర్చిదిద్దే కార్యక్రమాలను జీవీఎంసీ పూర్తి చేస్తోందన్నారు. కాబట్టి, వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాల వారు, కాలనీవాసులు, నివాసితులు తమ వద్ద రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై, కాలువలపై ఫుట్పాతులపై పారవేయకుండా, జరిమానాలుతో వ్యాపార లైసెన్సుల రద్దులకు గురికాకుండా రోజు మీ వద్దకు వచ్చే జీవీఎంసీ వాహనాలకు వ్యర్థాలను వేరు చేసి అందించాలని, మన విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరుస్తూ సుందరంగా తీర్చిదిద్దుతూ అతిథులను, పర్యాటకులను, విదేశీయులను, విహారయాత్రికులను ఆకర్షించేలా జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, పరిసరాల పరిశుభ్రతకు ,పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.




## అధికారుల కనుసన్నల్లో అక్రమ గ్రావెల్

**- యథేచ్ఛగా రెచ్చిపోతున్న గ్రావెల్ దొంగలు**



**అచ్యుతాపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** అధికారుల కనుషన్నల్లోనే యథేచ్ఛగా గ్రావల్ మట్టి దందా జరుగుతుంది. ప్రత్యేక ఆర్థిక మండలిలో గల ఎమ్ఎస్ఎమ్ఎ కేంద్రానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో కొందరు 3 జెసిబి మెసిన్లు 20 లారీలు ఏర్పాటు చేసి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అక్కడికి కూతవేటు దూరంలో ఉన్న సెజ్ కార్యాలయం అధికారులకు జరుగుతున్న దందా వారి కంటికి కనబడకపోవడం ఎన్నో ప్రశ్నలకు' తావిస్తుంది. అక్రమార్కులతో పాటు అధికారులు కూడా దందాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేయకపోవడం వలనే అక్రమార్కులు పేట్రేగిపోతున్నారని ప్రజలంటున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా కల్లు తెరిచి జరుగుతున్న అక్రమ గ్రావల్ మట్టి త్రవ్వకాలు చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్థులను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మండల స్థాయి ఆటల పోటీలకు ఏర్పాట్లు పూర్తి

**రావికమతం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మండల స్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు బుధవారం తెలిపారు ఈనెల 17,18 తేదీలలో అండర్ 14, అండర్ 17 విభాగాలలో విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ నెల 17న అండర్ 14 విద్యార్థిని విద్యార్థులకు, 18న అండర్ 17 విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్న మని చెప్పారు మండలంలో అన్ని ప్రభుత్వ హైస్కూల్ లకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. కోకో కబాడీ వాలీబాల్ షటిల్ బాల్ బ్యాడ్మింటన్, యోగ తదితర పోటీలు ఉంటాయన్నారు.

## రోడ్డు నిర్వాసితులకు టి డి ఆర్ బ్రాండ్లు వద్దు

**- 2013 చట్ట ప్రకారం హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలి**

**అచ్చుతాపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం అనకాపల్లి రోడ్డు విస్తరణ లో భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు టిడిఆర్లు వద్దు 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి, నిర్వాసితుల సంఘం గతంలో 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని గ్రామసభలు నిర్వహించి ఇప్పుడు నగదు రూపంలో భూములు ,ఇళ్ల స్థలాలకు డబ్బులు చెల్లించకుండా టీడిఆర్ లు ఇస్తామనడం నిర్వాసితులకు ఏమాత్రం ఉపయోగం లేదు ఇప్పటికైనా 2013 చట్ట ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, టిడిఆర్ బాండ్లు ఇవ్వాలని వీఎమ్ఆర్డిఏ ఇచ్చే నోటీసులను తిరస్కరిస్తూ14-10-2025న గౌరవ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని అనకాపల్లి



ఆర్డీవో కి కోర్టు ఉత్తర్వులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి కోటేశ్వరరావు గని శెట్టి సత్యనారాయణ నిర్వాసితుల సంఘం నాయకులు కన్వీనర్ ఆర్ రాము కో కన్వీనర్ కే రామ సదాశివరావు రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు ఎస్ బ్రహ్మాజీ కాండ్రేగుల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ "ఈ" పంట నమోదు పూర్తిచేయాలి

- ధాన్యం సేకరణకు 63 కేంద్రాలు ఏర్పాటు
- బాణాసంచా తయారీ కేంద్రాలలో భద్రతాప్రమాణాలు తనిఖీచేయాలి
- జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 15, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజను కు సంబంధించి వరిపంటకు "ఈ"పంట వివరాలు నమోదు ప్రక్రియ అక్టోబరు 25 నాటికి పూర్తిచేయాలని జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి అదికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరం నుండి రెవిన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, సివిల్ సప్లయి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇ-పంట నమోదు, ధాన్యం సేకరణ, పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, ఐవిఆర్ఎస్, నీటితీరువా, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు సవ్నీక్ష నిర్వహిస్తూ అక్టోబరు 25 నాటికి ఖరీఫ్ వరి పంటకు సంబంధించిన "ఈ" -పంట నమోదు నూరు శాతం పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం సేకరణకు జిల్లాలో 63 సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని, అవసరమైతే మరిన్ని కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. జిల్లాకు నిరేశించిన లక్ష్యం 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అవసరమైన ఎనిమిది లక్షల యాబై వేల గోనెసంచులు అవసరమౌతాయని, అందులో నాలుగు లక్షల గోనెసంచులు బియ్యం మిల్లులు యజమాన్యాలు సరఫరా చేస్తాయన్నారు. ధాన్యం తీసుకువచ్చే రైతులు రవాణా, గోనె సంచులు సమకూర్చుకుంటే సదరు ఖర్చులు నేరుగా వారికే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి మండల, గ్రామస్థాయి కమిటీల నియామకం చేయాలన్నారు. తేమశాతం మిషన్లు సేకరణకేంద్రాలు, మిల్లులలో ఒకే కంపెనీవి వినియోగించాలని, మిల్లుల వద్ద లోడింగు గంటలోగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలియజేసారు. ధాన్యం సేకరణ ప్రక్రియ మొత్తం డిజిటల్ రికార్డు అవుతుందని, గత సంవత్సరం అందించిన టార్పాలిన్లు, అందుబాటులో గల టార్పాలిన్లు వివరాలు అందజేయాలని అధికారులకు తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన సేవలను నిర్దేశించిన గడువులోపల అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు అవసరమైన ఇంటి స్థలాలను ప్రస్తుతం గల లేఅవుట్లలో ఖాళీలలో భర్తీచేయాలని, అదనంగా భూమి అవసరమైతే అందుబాటులోగల నివాసానికి అనుకూలమైన ప్రభుత్వభూమిని గుర్తించి సేకరించాలని తెలిపారు. అభ్యంతరంలేని ప్రభుత్వ భూములలో ఇళ్లు నిర్మించుకున్నవారికి రెగులరైజేషను చేయుటకు సమగ్రవివరాలతో ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను డివిజను, మండల, మండల స్థాయిలో సి.సి.ఎల్.ఎ. నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిజస్టరు చేయాలన్నారు. తిరస్కరించే అర్జీలకు అందుకు గల కారణాన్ని అర్జీదారునికి అందజేయాలన్నారు. ప్రభుత్వ భూముల సర్వే చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలను గుర్తించినట్లయిన ఆక్రమణదారులకు నోటీసులు అందజేయాలన్నారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలన్నారు. వార్తాపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందించాల్సిందిగా అధికారులను జాయింటు కలెక్టరు ఆదేశించారు. దీపావళి పండుగ సంధర్భంగా బాణాసంచా క్రయవిక్రయాలు పెరుగుతాయని, కావున తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతాలోపాలు గుర్తిస్తే నోటీసులు జారీచేయాలన్నారు. ఓటరు లిస్టులకు సంబంధించి ఓటరు వెరిఫికేషను పూర్తి చేసిన పిదప, ప్రతి ఓటరు మ్యాపింగు చేయాలని తెలిపారు. ఓటరు చేర్పులకు సంబంధించి 40 సంవత్సరాలు లోపు వయస్సు గల వారిని మాత్రమే కొత్త ఓటరు రక్తసంబంధీకుల ఓటును లింకు చేసి నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, సివిల్ సప్లయి జిల్లామేనేజరు పి.జయంతి, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు



## దేవరాపల్లి పంచాయతీలో ఇంటి పన్నుల సొమ్ము గోల్ మాల్..?

**- బిల్ కలెక్టర్ జోగిరాజుపై పంచాయతీ ఈవో ఫిర్యాదు**

**- అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం డిమాండ్**

**దేవరాపల్లి, అక్టోబర్ 15 మేజర్‌న్యూస్:** స్థానిక మేజర్ పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లు సొమ్ము గోల్ మాల్ అయినట్లు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నిధుల్ని ఇక్కడ బిల్లు కలెక్టరుగా పనిచేసిన జె.జోగిరాజు స్వాహా చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఉద్యోగిపై పంచాయతీ ఈఓ బి.ఏ. అనంత ఉమాదేవితో పాటు ఎంపీడీఓ ఎం.వి.సువర్ణరాజు విడివిడిగా జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనికి పంచాయతీ ఈఓ అనంత ఉమాదేవి చెప్పిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా మునగపాక పంచాయతీలో బిల్లు కలెక్టరుగా పనిచేస్తూ జె. జోగిరాజు దేవరాపల్లి పంచాయతీకి గత ఏడాది అక్టోబరు నెలలో బదిలీపై వచ్చారు. ఆయన అక్కడ పనిచేసిన కాలంలో వివిధ అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో అతనిపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఓ వైపు విచారణ జరుగుతుండగానే ఆయనను దేవరాపల్లికి గత ఏడాది అక్టోబరులో బదిలీ చేశారు. మునగపాకలో ప్రజలు చెల్లించిన ఇంటి పన్నులో రూ. 4.45 లక్షలు జోగిరాజు స్వాహా చేసినట్లు విచారణలో తేలింది. ఈ అభియోగంపై దేవరాపల్లిలో విధులు నిర్వర్తిస్తున్న అతడిని ఈ ఏడాది మే 26న జిల్లా పంచాయతీ అధికారి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ కు గురైన జోగిరాజు దేవరాపల్లి పంచాయతీలో అతని స్వాధీనంలో ఉన్న ఏ రికార్డుని నేటి వరకు కార్యాలయానికి అప్పగించలేదు సరికదా బీరువా తాళాలను సైతం అతని వద్దే ఉంచుకున్నాడు. అతని వద్ద నుంచి పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకోడానికి ఈఓ చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో అతనిపై దేవరాపల్లి పోలీసు స్టేషన్ లో జూన్ 6న ఆమె ఫిర్యాదు చేశారు. డీపీఓ, ఎంపీడీఓ నుంచి ఫిర్యాదు వస్తే తప్ప ఫిర్యాదు స్వీకరించలేమంటూ పోలీసులు పంచాయతీ కార్యదర్శికి చెప్పడంతో ఆ ఫిర్యాదుని వెనక్కి తీసుకున్నానని ఆమె విలేకరులకు తెలిపారు. ఇంటి పన్ను డిమాండు రూ. 13 లక్షలు-బ్యాంకులో జమ అయ్యింది రూ. 6 లక్షలు మాత్రమే, దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరంలో 13 లక్షలు ఇంటి పన్ను వసూలు కావలసి ఉంది. గత ఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది మే 25 వరకు సుమారు రూ. 6 లక్షలు మాత్రమే బ్యాంకులో జమ అయ్యింది. మిగతా సొమ్ము వసూలు




అయ్యిందా లేదనే దానిపై స్పష్టత రావలసి ఉంది. కాగా తమ వద్ద ఉన్న ప్రాథమిక సమాచారంతో ఇంటిపన్ను చెల్లించాలంటూ కొంత మందికి పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఫోను చేస్తే, వారు ఇంటి పన్ను చెల్లించిన రశీదు తెచ్చి చూపిస్తుండటంతో పంచాయతీ ఈఓ విస్తుపోతున్నారు. దీంతో మునగపాక పంచాయతీ మాదిరిగానే దేవరాపల్లి పంచాయతీలోనూ ఇంటి పన్ను సొమ్ముని బిల్లు కలెక్టరు స్వాహా చేసి ఉంటాడన్న అనుమానాన్ని ఆమె సోమవారం విలేకరుల ముందు వ్యక్తం చేశారు. అతనిపై ఎంపీడీఓకి గత నెల 20న లిఖిత పూరకంగా ఫిర్యాదు చేశానన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు బిల్లు కలెక్టరుపై డీపీఓకి ఫిర్యాదు పంపించామని ఎంపీడీఓ ఎం.వి. సువర్ణరాజు పేర్కొన్నారు. దేవరాపల్లి పంచాయతీలో అవినీతి ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి అసలైన దోషులపై చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.




## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**సీతానగరం అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఐ.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించేం దుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంత ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులకుగణిత ఉపాధ్యాయులైన కొయ్యాల శ్రీరాములు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం ఎంతో ఉపయోగమని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పబ్లిక్ పరీక్షపై ఫోకస్ పెట్టి మంచి ఉత్తీర్ణ శాతాన్ని సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.నాగరాజు, డి.రామారావు తదితరు పాల్గొన్నారు.

### గూగుల్ డేటా సెంటర్ ఒప్పందంతో

## ఉత్తరాంధ్ర రూపురేఖలే మారిపోతాయి

### – పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**పార్వతీపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి ఢిల్లీలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, నిర్మల సీతారామన్ గూగుల్ క్లౌడ్ సీఈవో తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఏఐ గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుండడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖలే మారిపోతాయని యువకులందరికి ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిచంద్రబాబు, మంత్రి లోకేష్ సమర్థ నాయకత్వానికి గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

## నవజాతి శిశు అంబులెన్స్‌ను తనిఖీ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 108 ప్రోగ్రాం మేనేజర్ మహమ్మద్ గౌస్ భాషా పాలకొండ ఏరియా హాస్పిటల్ ను, అందులో ఉన్న 108 నవజాత శిశు అంబులెన్స్ ను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దానిలో భాగంగా ఆయన అంబులెన్స్ లో ఉన్న అన్ని రికార్డులను, పరికరాలను, మందులను నిశితంగా పరిశీలించారు. స్థానిక ఏరియా హాస్పెటల్ సూపరిండెంట్ చిరంజీవి ని కలిసి, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా తమ 108 సేవలను ఉపయోగించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా మేనేజర్ ఎస్ మన్మధ నాయుడు, డివిజన్ అధికారి గిరిబాబుతో పాటు 108 సిబ్బంది గణపతి, శ్రీనివాస్, రమణ, మురళి, అనంతరావు పాల్గొన్నారు.

### సీతంపేట ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిగా పిహెచ్ఓ వెంకట గణేష్



**సీతంపేట, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిగా పిహెచ్ఓ వెంకట గణేష్ బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఏపీవోగా పని చేసిన చినబాబు కొద్దిరోజులు సెలవుపై వెళ్లడంతో ఐటీడీఏ పీహెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న వెంకట గణేష్‌కు ఏపీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## రీల్స్ తయారీదారులకు బహుమతులు ప్రకటించిన కలెక్టర్

### – ఐదుగురిని ఎంపిక చేసినట్లు ప్రకటన – త్వరలో బహుమతి ప్రధానం ఉంటుందని స్పష్టీకరణ



**పార్వతీపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, జలపాతాలు, చారిత్రక ప్రదేశాలపై ఉత్తమ వీడియోలను తీసిన రీల్స్ తయారీదారులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి బుధవారం బహుమతులను ప్రకటించారు. జిల్లావ్యాప్తంగా 38 మంది రీల్స్ తయారీదారులు 48 వీడియోలను వెబ్ సైట్ నందు అప్ లోడ్ చేశారని కలెక్టర్ చెప్పారు. వీటిలో ఐదింటిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వీరందరికి త్వరలో బహుమతి ప్రధానం చేస్తామని పేర్కొన్నారు. పార్వతీపురం నుంచి మర్రి రవి మన్యం పర్యాటక ప్రాంతాలపై చేసిన వీడియో ప్రథమ బహుమతికి ఎంపికైందని, వీరికి రూ.5,000/–లు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. సాలూరు మండలం గదబ బొడ్డవలస నుంచి కోన మహేష్ చిత్రీకరించిన మన్యం పర్యాటక ప్రాంతాల వీడియోకి ద్వితీయ బహుమతికి ఎంపిక కాగా,వీరికి రూ.3,000 నగదును, సీతంపేటకు చెందిన కె.టెండూల్కర్ సీతంపేట అందాలపై చిత్రీకరించిన వీడియోకి తృతీయ బహుమతికి ఎంపికైందని, వీరికి రూ.2,000 ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పార్వతీపురం మండలం నర్సిపురం పంచాయతీ వెంకటరాయుడు పేట గ్రామం నుంచి మహతో ఇంద్రాణి మన్యం పర్యాటక అందాలపై చేసిన రీల్ కన్సోలేషన్ బహుమతికి ఎంపిక కాగా, పార్వతీపురం నుంచి పట్టాభి అనిల్ కుమార్ ఆడాలి వ్యూ పాయింట్, లొద్ద జలపాతం, తోటపల్లిపై చిత్రీకరించిన రీల్ కు సోషల్ మీడియా అంబాసిడర్ గా కన్సోలేషన్ బహుమతికి ఎంపిక కావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. వీరందరికి త్వరలో బహుమతి ప్రధానం చేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు





**గరుగుబిల్లి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలం తోట పల్లి గ్రామంలోని పవిత్ర నాగా వళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండరామస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం బుధవారం దేవస్థానం అధికారులు చేపట్టారు. శ్రీవెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండరామస్వామి ఆలయాల్లోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయంను గ్రామపెద్దలు, దేవా దాయశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించడం జరిగిందని దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు.శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయం నుంచి 5,15, 792 రూపాయలు ఆదాయం వచ్చిం దన్నారు.శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 3,526 రూపాయ లు ఆదాయం వచ్చిందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. హుండీల లెక్కింపు కార్యక్రమమును జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం నుంచి హాజరైన బి అప్పలనాయుడు పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు చేపట్టామన్నారు.ఈహుండీల లెక్కిం పు కార్య క్రమంలో టి టి డి ఎస్ టి సభ్యులు,శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు , గ్రామ రెవెన్యూ అధికారి తాతా రవికుమార్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చిన్నారావు, దేవ స్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయు డు, పెడారపు పోలిరాజు ,తదితరు లు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కార్యాలయంలో ఘనంగా మహిళ దినోత్సవం

**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్ట్స్ కార్యాలయం లో అంతర్జాతీయ రైతు మహిళ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుక సన్యాసిరావు మాట్లాడుతు బారత దేశ వ్యవసాయ రంగం లో మహిళల పాత్ర కీలకమైనది అన్నారు.వ్యవసాయ రంగం లో 80% పనులు మహిళ రైతు లే నిర్వహిస్తున్నారన్నారు. మహిళ రైతు దేశానికి వెన్నుముక అని అభివర్ణించారు. హార్టికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రారంభ దశ నుండి దాన్యాలను నిల్వా చేసి వంట చెయ్యడం వరకు అనగా పొదుపుగా వ్యవసాయం నకు అవసరమైన మధుపును సమాకుర్చటంలో ప్రాముఖ పాత్ర పోసిస్తున్నార న్నారు. అదే విధముగా రైతం సంఘాల ప్రతినిధులు మాట్లాడూతు – తప్పని సరిగా సమన పనికి – సమానమైన కూలీ అందజేయాలని అన్నారు.ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలాన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం



**బాడంగి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే సందర్భంగా బాడంగి మండలం గజరాయని వలస ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో బుధవారం ఎంపీడీవో ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థు లకు చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 7 రకాల హ్యాండ్‌వాష్ టెక్నిక్స్‌ను ప్రదర్శించి విద్యార్థులకు వివరించారు. తదుపరి, గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాలలో కూడా అంగన్వాడీ టీచర్లు, సిబ్బందితో కలిసి చిన్నారులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలలో ఇవే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి అని ఎంపిడిఓ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం

# రాష్ట్రానికి శుభ పరిణామం

**– ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు – ఆంధ్రప్రదేశ్ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు**



**బాడంగి, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్) :** విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అని ఆంధ్రప్రదేశ్ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ, గూగుల్ సంస్థతో కుదుర్చుకున్న ఈ ఒప్పందం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రాంతం ప్రపంచ ఐటీ పటంలో ప్రాధాన్యతను సంతరించుకోబోతోందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 1.88 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఇదే ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణానికి బాటలు వేసి, మైక్రోసాఫ్ట్‌ను ఆహ్వానించిన విషయం గుర్తుచేస్తూ, ఇప్పుడు ఆయన దూరదృష్టితో విశాఖను ఐటీ హబ్‌గా మలచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ స్థాపన చంద్రబాబు దృష్టి, నారా లోకేష్ సాంకేతిక దూరదృష్టి ఫలితమని అన్నారు. "ఉత్తరాంధ్ర వాసిగా నాకు ఎంతో గర్వంగా ఉంది. విశాఖను ప్రపంచస్థాయి ఐటీ విశ్వనగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం," అని కొల్లి పేర్కొన్నారు.

## ఘనంగాడాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**బాడంగి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి శంబంగి రామకృష్ణ కలాం చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధికి కలాం గారు చేసిన సేవలు అమూల్యమని, ఆయన స్ఫూర్తి ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రజాప్రతినిధులు అధికారులుఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవిలో చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ భాస్కర రావు**



మెరకముడిదాం. అక్టోబరు 15 మేజర్ న్యూస్. ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు అన్నారు. మెరకముడిదాం మండల హెడ్ క్వార్టర్ లోగల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బుధవారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఎంపిడిఓ భాస్కర రావు హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య కరమైన జీవనం సాగించేందుకు, ప్రతి వ్యక్తీ తన దైనందిన కార్యక్రమాలు లో ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యమే , మహా భాగ్యం అని అలాంటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడంలో నిర్లక్ష్యం వహించ కూడదన్నారు. శుభ్రమైన చేతులే వ్యాధులను నివారించగలవని, అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతిరోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు ఎంపిడిఓ అవగాహన కల్పించారు. అనంతరం సిహెచ్ ఓ. ఆర్.రామారావు మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం అనేదాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలనీ, అలాగని తరచుగా చేతులు శుభ్రం చేసుకోకపోవడం వల్ల రోగనిరోధక శక్తి కూడా తగ్గే ప్రమాదం ఉందని అన్నారు. దీనివల్ల ఇతర ఇన్ఫెక్షన్లు కూడా సులభంగా సోకే అవకాశం ఉంటుంది. క్రిములు శరీరంలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి సబ్బు, నీటితో కనీసం 20 సెకన్ల పాటు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి యం. చంద్రశేఖర్, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ గౌస్యా బేగం, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ చుక్క, శివ, ఆరోగ్య సిబ్బంది జయలక్ష్మి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్ క్షమాపణతో కేసును వెనక్కి తీసుకున్న బిజెపి




**నెల్లిమర్ల, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** హిందూ దేవుళ్లను దూషిస్తూ మత ప్రచారం చేస్తున్న చర్చి ఫాస్టర్ ఇమ్మానియేల్ పై ఇచ్చిన ఫిర్యాదు బిజెపి అధ్యక్షులు మైపాడ ప్రసాద్, కూటమి నాయకులు వెనక్కి తీసుకున్నారు. నెల్లిమర్ల గ్రామదేవత పూడమ్మతల్లి వనం గుడివద్ద హిందూ దేవుళ్లను కించపరుస్తూ మత ప్రచారం చేయడంపై నెల్లిమర్ల పోలీసులకు నాయకులు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఇరు పార్టీలను బుధవారం నెల్లిమర్ల పోలీసు స్టేషన్ కి పిలిపించారు. ఈ సందర్భంగా మైపాడ ప్రసాద్ మాట్లాడుతూ దేవాలయాలు, గ్రామదేవత గుడులు వద్ద హిందూ దేవుళ్లను ధూషిస్తూ ప్రచారం చేయడం తగదన్నారు. హిందువులు అధికంగా ఉన్న ప్రాంతాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. అలాగే బలవంతపు మతమార్పిడిళ్లకు పాల్పడితే ఊరుకోబోమని హెచ్చరించారు. హిందూ దేవుళ్లను దూషించి మత ప్రచారం చేయడం చట్టపరంగా నేరమని ఎస్ఐ గణేష్ చెప్పారు. దీంతో ఫాస్టర్ ఇమ్మానియేల్ ఇక నుంచి అలా జరగదని క్షమాపణ చెప్పడంతో ఆయనపై పెట్టిన కేసును వెనక్కి తీసుకున్నారు. రాజీ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, నగరపంచాయతీ టిడిపి అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, పూడమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు దొరబాబు, రమేష్, సురాల సూర్యనారాయణ పాల్గొన్నారు.

## సీతయ్య పేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం : పాల్గొన్న ఏఓ శ్యాం సుందర్



**బొబ్బిలి, అక్టోబర్ 15: మేజర్ న్యూస్ :** మండలంలోని సీతయ్య పేట గ్రామంలో బుధవారం పొలం పిలిపిస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా సీతయ్యపేట గ్రామంలో తూటికాడ కషాయం తయారు చేసే రైతులకు చూపించడం జరిగినది. ఈ కషాయం యొక్క ముఖ్య ఉద్దేశం వరి పంటలో ప్రస్తుతం ఆశించే సుడిదోమ నివారణకు ప్రకృతి సేద్య విధానములో ఇది ఒక మంచి పద్ధతి. దీనిని 10 నుండి 10 కేజీల పచ్చి తూటి ఆకుని తీసుకొని పది లీటర్ల ఆవు మూత్రము 10 లీటర్ల నీటిని కలిపి ఆకు బాగా మరిన్ని విధానంగా ఉడకపెట్టి దానిని చల్లపరిచిన తర్వాత కషాయం వడపోసుకుని కషాయం ట్యాంకుకి రెండు లీటర్ చొప్పున కలుపుకొని ఎకరానికి 10 ట్యాంకలు స్ప్రే చేసుకున్నచో సుడిదోమ నివారణ తక్కువ ఖర్చుతో నివారించవచ్చని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రవళి మరియు ప్రకృతి సేద్య స్టాప్ సిబ్బంది పాల్గొనడం జరిగినది భాగంగా సీతయ్యపేట గ్రామంలో తూటికాడ కషాయం తయారు చేసే రైతులకు చూపించడం జరిగినది. ఈ కషాయం యొక్క ముఖ్య ఉద్దేశం.. వరి పంటలో ప్రస్తుతం ఆశించే సుడిదోమ నివారణకు ప్రకృతి సేద్య విధానములో ఇది ఒక మంచి పద్ధతి. దీనిని 10 నుండి 10 కేజీల పచ్చి తూటి ఆకుని తీసుకొని పది లీటర్ల ఆవు మూత్రము 10 లీటర్ల నీటిని కలిపి ఆకు బాగా మరిన్ని విధానంగా ఉడకపెట్టి దానిని చల్లపరిచిన తర్వాత కషాయం వడపోసుకుని కషాయం ట్యాంకుకి రెండు లీటర్ చొప్పున కలుపుకొని ఎకరానికి 10 ట్యాంకలు స్ప్రే చేసుకున్నచో సుడిదోమ నివారణ తక్కువ ఖర్చుతో నివారించవచ్చని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రవళి మరియు ప్రకృతి సేద్య స్టాప్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కమ్మవలస గ్రామంలో గ్లోబల్ వాషింగ్ డే : పాల్గొన్న సర్పంచ్ పిల్లా వసుంధర



**బొబ్బిలి, అక్టోబర్ 15: మేజర్ న్యూస్ :** మండలంలోని కమ్మవలస పంచాయతీ ఎంపిపి పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది కలిసి గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ ప్రోగ్రాంలో సర్పంచ్ పిల్లా వసుంధర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని., చేతులు శుభ్రంగా లేకపోతే.. దానికి ఉండే క్రిములు, బ్యాక్టీరియా, వైరస్‌లు మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్తాయని. దీని కారణంగా తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, కావున చిన్నప్పటి నుండే పిల్లలు చేతులు శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి, సచివాలయ సిబ్బంది, హెల్త్ సిబ్బంది స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ఏర్పాటుకు మార్కెట్ కమిటీ నిధులు ఇవ్వడంపై అభ్యంతరం

## రూ.74లక్షల నిధులు స్పెషలాఫీసర్ పాలనలో ఎలా ఇచ్చారు అంటూ బంగారు రాజు ప్రశ్న

## నూతన పాలకు వర్గం ఆమోదిస్తేనే నిధులు రైతు బజార్ ఏర్పాటుకు ఇవ్వాలని ఏఎంసీకి సూచన

## గాయత్రి అధ్యక్షతన జరిగిన ఏఎంసి సమావేశంలో పలు తీర్మానాలు





**పూసపాటిరేగ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గత ఏఎంసీ పాలకవర్గంలో కాకుండా స్పెషలాఫీసర్ పాలనలో రైతు బజార్ ఏర్పాటుకు భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ఎలా అనుమతులు ఇచ్చారంటూ మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు మార్కెట్ కమిటీ అధికారి సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూసపాకరేగ మార్కెట్ కమిటీ పాలకవర్గ తొలి సమావేశం గేదెల గాయత్రి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు హాజరయ్యారు. మార్కెట్ కమిటీ గతంలో నిర్వహించిన కార్యక్రమాలతో పాటు, మార్కెట్ కమిటీకి వస్తున్న ఆదాయం, పాలనాపరమైన ఖర్చులపై పాలకవర్గ సభ్యులకు కమిటీ కార్యదర్శి సతీష్ కుమార్ చదివి వినిపించారు. గత పాలకవర్గంలో రైతు బజార్ ఏర్పాటుకు రూ.74లక్షలు తీర్మానం చేసే ఆమోదించడం జరిగిందని కార్యదర్శి సతీష్ కుమార్ వివరించగా మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతు బజార్ కు ఆ నిధులు విదల్చడం వలన మార్కెట్ కమిటీకి ప్రయోజనం ఉంటుందా అని కార్యదర్శిని ప్రశ్నించారు. ఆ తీర్మానం ఎప్పుడు చేశారంటూ దస్త్రాన్ని పరిశీలించగా 2025 జనవరి 27న స్పెషలాఫీసర్ పాలనలో తీర్మానం చేసినట్లు ఉండడంతో 74 లక్షల భారీ మొత్తం ఎలా చేశారంటూ బంగారు రాజు అధికారుల తీరును తప్పుపట్టారు. తీర్మానం ఆమోదం కొరకు అని రికార్డులో ఉండడంతో ఆ నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేదని, తాజా పాలకవర్గం అందుకు సానుకూలంగా ఆమోదిస్తేనే ఆ నిధులను రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కమిటీ కార్యదర్శి కి బంగార్రాజు సూచించారు. పాలకవర్గ సమావేశానికి ప్రత్యేక హాలు ఉండే విధంగా కార్యాలయం పైభాగంలో ప్రత్యేక గదిని నిర్మించాలని, అదేవిధంగా మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణం ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ గోడను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పాలకవర్గం ఏకగ్రీవం గా కమిటీ చైర్మన్ గాయత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు ఆమె సమ్మతించారు. అంతకుముందు కొత్త పాలకవర్గం సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి కార్యాలయ ప్రాంగణ స్థలాన్ని మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు పరిశీలించారు.

# ఏఐతో విశ్వసుందర నగరంగా విశాఖ : గద్దె బాబురావు



**చీపురుపల్లి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ)తో విశాఖపట్నం విశ్వసుందర నగరంగా ఆవిర్భావించనుందని చీపురుపల్లి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. బుధవారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృత్రిమ మేదస్సు ఏఐ తీసుకురావడా నికి నారా చంద్రబాబు చేసిన కృషిని దేశ ప్రధాని సైతం అభినందించారన్నారు. గూగుల్ ఏఐ విశాఖపట్నం కేంద్రంగా మంజూరు కావడం వలన విద్య వైద్య వ్యవసాయ తదితర రంగాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేష్ జరిపిన కృషి కారణంగా 15 వేల మిలియన్ డాలర్లను ఖర్చు పెడుతూ విశాఖపట్నం ప్రధాన కేంద్రముగా ఏఐ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టమన్నారు. ఏఐ వలన ప్రపంచ స్థాయిలోనే ఉత్తరాంధ్రకు గుర్తింపు కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, షిప్పియార్డులు ఉన్న విశాఖపట్నంలో గూగుల్ సంస్థ ఏర్పాటు కావడంతో భవిష్యత్తులో ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రాల సమయంలో హైదరాబాదు లో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన హైటెక్ సిటీ మాదిరిగానే భవిష్యత్తులో ప్రస్తుతం విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన ఏఐ కేంద్రం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రను ప్రపంచ స్థాయిలో ఇనుముడింప చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖపట్నాన్ని విశ్వసుందర నగరంగా అభివృద్ధి చేయడంలో దేశ ప్రధానమంత్రి మోడీ కృషి అభినందనీయం అన్నారు. రానున్న రెండు మూడు నెలలలో చారిత్రాత్మక ఒప్పందానికి పలుదేశాలు ఆంధ్రప్రదేశ్ లో క్యూ కట్టనున్నాయన్నారు .

# గొలుసు దుకాణాలపై ప్రత్యేక నిఘ : ఎక్సైజ్ శాఖ సిఐ వెల్లడి

**పూసపాటిరేగ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మద్యం దుకాణదారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా కాకుండా అక్రమ మార్గాల్లో మద్యాన్ని సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని భోగాపురం ఎక్సైజ్ సీఐ రవికుమార్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరిండెంట్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు భోగాపురం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో పోలీస్ అర్బన్, రూరల్ సీఐలు దుర్గాప్రసాద్, రామకృష్ణ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ సరఫరా చేస్తున్న మద్యం నాణ్యత పై పూసపాటిరేగ, భాగాపురం మండలాల మద్యం దుకాణాల నిర్వాహకులకు సమావేశాన్ని భోగాపురం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ మద్యం దుకాణాలలో అమ్మకాలు నిర్వహిస్తున్న మద్యం సరఫరా పై ప్రత్యేక నిఘాను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ ఎక్సైజ్ యాప్ ద్వారా కాకుండా అక్రమ మార్గంలో మద్యాన్ని దుకాణదారులు సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా రవికుమార్ హెచ్చరించారు. అయితే లిక్కర్ బాటిల్ పైనే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఉంటుందని, బీరు బాటిల్ కు మాత్రం ఈ యాప్ లేని విషయాన్ని సిఐ రవికుమార్ పేర్కొన్నారు. అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహిస్తే దుకాణదారులపైనే బాధ్యులను చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా రవికుమార్ హెచ్చరించారు. ఇటువంటి వారిపై తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ స్పష్టం చేశారు.



# మహిళా పారిశ్రామిక వేత్తలకు ఊతం

## – భోగాపురం వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు



**భోగాపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మండలంలో ఔత్సాహ వంతులైన మహిళా పారిశ్రామికవేత్తలకు ఊతం ఇవ్వడమే ప్రధాన లక్ష్యమని వెలుగు ఏపీఎం పి శ్రీనివాసరావు అన్నారు. ఆయన భోగాపురం వెలుగు సమాఖ్య ఏపీఎంగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా కేంద్రంలో ఏపీఎంగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన ఏపిఎం యు.జగదీష్ కుమార్ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అర్హులైన వారందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసి ముందుకు తీసుకువెళ్లే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. మండల సమాఖ్య, గ్రామైక్య సంఘాలు సమావేశాలు నిర్వహించి వారిలో చైతన్యం కలిగే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిబ్బంది సహకారంతో పని చేయనున్నట్లు పేర్కొన్నారు.

# గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ జిఎస్ రాజశేఖర్ నాయుడు



**కొత్తవలస, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ :** గొలుసు దుకాణాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎస్ రాజశేఖర్ నాయుడు అన్నారు ఈ మేరకు ఆయన బుధవారం స్థానిక స్టేషన్లో ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల లక్కవరపుకోట వేపాడ కొత్తవలస మండలంలో గల 17 మద్యం దుకాణాల లైసెన్స్ దారులు. షాపులో పనిచేస్తున్న నౌకరు నామాలతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఉన్న మద్యం దుకాణాలన్నిటిలోనూ ఐఎంఎల్ ప్రతి సీసాలను తప్పనిసరిగా స్కాన్ చేసిన తర్వాతే అమ్మకాలు జరపాలని అన్నారు. బీరు సీసాపై గాని ఉండే వేరే బార్ కోడ్ ను స్కాన్ చేయవద్దు ఆ బార్ కోడ్ కేవలం లేబుల్ కి సంబంధించినది అలాగే బీరు సీసా మీద ఎలాంటి హెచ్ఇఎల్ ఉండదు ఈ మొబైల్ యాప్ లిక్కర్ సీసాకి మాత్రమే వర్తిస్తుంది లిక్కర్ నాణ్యతకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే 14405 కి తెలియజేయండి.అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ఏర్పాటు చేసిన దగ్గర నుండి నాణ్యమైన మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని అందులో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు. ముఖ్యంగా సర్కిల్ పరిధిలో గల పలు పట్టణ. మరియు పలు గ్రామాల్లో గాని గొలుసు దుకాణాలు ఎవరైనా నిర్వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దీనిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని ప్రతిరోజు దాడులు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఏ గ్రామంలోనైనా గొలుసు దుకాణాలు నిర్వహించినట్లయితే ఆ సమాచారాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్కు ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో 17 షాపుల లైసెన్స్ దారులు. నౌకర్ నామాలు తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా యూనిట్ ఆకస్మిక తనిఖీ



విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 15, మేజర్ న్యూస్ : అర్బన్ ఫైలేరియా యూనిట్‌ను మంగళవారం రాత్రి రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వరుణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో ప్రతీ మంగళ, శుక్రవారం రోజుల్లో రాత్రి పూట నిర్వహించే క్లినిక్ కార్యకలాపాలు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వ్యాధిగ్రస్థులు జీవిత కాలంలో డిఈసి మాత్రలు ఒకసారి వాడితే సరిపోతుందని, రోజూ క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం ద్వారానే నయమవుతుందని చెప్పారు. కొంతమంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులతో మాట్లాడి, ఇక్కడ అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మలేరియా అధికారిణి వై. మణి రోగులకు అవగాహన కల్పిస్తూ, వ్యాయామాలు చేసి చూపించారు. సీనియర్ ఎంటమాలోజిస్ట్ వరప్రసాద్ రెడ్డి, అర్బన్ ఫైలేరియా యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల కొనుగోళ్లపై అవగాహన

**జీఎస్టీ తగ్గింపుతో సామాన్యుని కొనుగోలు శక్తి పెరిగిందన్న రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్**



పూసపాటిరేగ, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ : ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో జీఎస్టీని అనూహ్యంగా తగ్గించడంతో సామాన్యునికి ద్విచక్ర వాహనాల కొనుగోలు శక్తి పెరిగినట్లు రవాణా శాఖ ఇన్స్పెక్టర్ వెంకటరావు స్పష్టం చేశారు . మండలంలోని కోనా ద కూడలి సమీపంలో హీరో షోరూం వద్ద ఎన్డీఏ ప్రభుత్వం తగ్గింపు పై వినియోగదారుల సదస్సు రవాణా శాఖ ఇన్స్పెక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది ఈ సందర్భంగా రవాణా శాఖ ఇన్స్పెక్టర్ వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వలన సామాన్యులకు కొనుగోలు శక్తి పెరగడం హర్షనీయమన్నారు. ఒక్కో ద్విచక్ర వాహనంపై రూ. 8000 నుంచి రూ.13వేల వరకు ఫస్ట్ సేవల పన్ను తగ్గడం వలన సామాన్యులు ద్విచక్ర వాహనాలను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడిందన్నారు. ఈ అవకాశాన్ని సామాన్య మధ్య తరగతి వర్గాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకుంటారన్న ఆశాభావాన్ని రవాణా శాఖ ఇన్స్పెక్టర్ వెంకటరావు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేత కందికుప్పల చినబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులు ఈకేవైసీ శతశాతం పూర్తి చేయించాలి



బాడంగి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి శ్రామికులందరి ఈ కేవైసీ శతశాతం పూర్తి చేయించాలని తెలిపారు వచ్చేనెల 1 నుంచి హాజరు ఈ కేవైసీ ద్వారానే నమోదు చేయబడనుందని తెలిపారు. కాబట్టి యాక్టివ్, ఇన్‌ఆక్టివ్ జాబ్ కార్డు హోల్డర్లు అందరూ తక్షణమే ఈ కేవైసీ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇక, ఈ కేవైసీ లేని వారికి ఉపాధి పనికి హాజరు తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులు పండ్ల తోటలు ఏర్పాటు చేసుకోవటానికి ముందుకు రావాలని, అర్హులైన వారికి ఎస్టిమేషన్ డేటా సేకరణ వేగవంతం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల గుర్తింపు జియో ట్యాగింగ్ యాప్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ సాయిరాం, ఈసీ, సాంకేతిక మరియు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



తెర్లాం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ : మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం ఆజాద్ 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంధాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అతను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈయన 1931లో రామేశ్వరంలో జన్మించారని అలాగే 2002 జూలై 25న రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారని ఆయన అన్నారు. ఈయనకు బాలల అంటే ఎంతో ఇష్టమని అలాగే యువకులు శ్రమజీవులు అంటే పరమానందం అనీ వారి సేవలను కొనియాడారు. ఈయన గ్రామం రామేశ్వరం సముద్ర తీరానికి దగ్గరలో ఉండడం వలన తన స్నేహితులతో అక్కడికి సాయంత్రం వెళ్లి వెళ్లి సేదతీరే వారిని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆయన యువజనలను శాస్త్రవేత్తలను వారితో స్నేహపూర్వకమైన ప్రేమ భావాలతో వారిని గౌరవించి వారితో సంతృప్తికరమైన కార్యక్రమాలు నిర్వహించేవారు అన్నారు .అలాగే దేశ భద్రత కోసం జాతీయత స్నేహభావాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకునే వారిని రాష్ట్రపతిగా ఆయన దేశానికి అందించిన సేవలు మరువ లేనివని కొనియాడారు. దేశ ప్రగతికి బాలలు యువజనలు శ్రామికులు శాస్త్రవేత్తలు మూలాధారమని భావించి వారు దేశానికి నాలుగు స్తంభాలుగా విలసిల్లారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు పిల్లలు విద్యార్థులు తదితరులు ఉన్నారు

# నగరంలో కమిషనర్ నల్లనయ్య పర్యటన





విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 15: మేజర్ న్యూస్ : నగరంలో అనేక ప్రాంతాల్లో బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పర్యటించారు. వివిధ చోట్ల పారిశుధ్య పనులను పరిశీలించిన ఆయన పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ విక్రయాలపై ఆరా తీశారు. అలాగే పర్యటించిన ప్రాంతాలలో దుకాణాలకు ట్రేడ్ లైసెన్సుల గురించి దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. లేని పక్షంలో తక్షణమే ట్రేడ్ లైసెన్సులు పొందాలని సూచించారు. అనంతరం అన్న కాంటీన్ చేరుకొని అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఆహారం ఏ విధంగా ఉందో అక్కడివారిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యొద్దు : పట్టణ పౌర సంక్షేమ సంఘం



విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 15, మేజర్ న్యూస్ : పేదలకు వైద్యం అందాలంటే వైద్య విద్యా, ప్రజారోగ్య వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ఇవ్వొద్దని, పీపీపీ విధానం వెనక్కి తీసుకోవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు యు ఎస్ రవికుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక జెడ్పీ మినిస్టీరియల్ భవనంలో బుధవారం జరిగింది. సమావేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగాన్ని పూర్తిగా సి పి పి మోడల్ లో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పుకోవడానికి చూస్తోందన్నారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఐదు కాలేజీలు ప్రారంభించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలని చూడటం సరికాదన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ జరిగితే వైద్య విద్యా పేద విద్యార్థులకు భారంగా మారుతుందన్నారు. ఫీజులు కట్టలేక పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. మరో వైపు ప్రైవేటు ఆసుపత్రులకు ఇవ్వాల్సిన ఆరోగ్యశ్రీ నిధులు మంజూరు చేయకపోవడం వల్ల ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయాలని, మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పి. హెచ్ సీ వైద్యులు సమస్యల పరిష్కారం చేయకపోవడం వలన 20 రోజుల నుంచి సమ్మెలో ఉన్నారన్నారు. వెంటనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలని, ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయాలని, పి హెచ్ సి వైద్యుల సమస్యలు పరిష్కారం చేసి సమ్మెను విరమింప చేసి ప్రజారోగ్య వ్యవస్థ కాపాడుకోవడం కోసం, ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని కోరుతూ ప్రభుత్వాన్ని కోరుతూ ఈ తీర్మానం ఏకగ్రీవంగా తీర్మాణం ఆమోదించారు. సమావేశంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు, డాక్టర్ కె.నాగ మనోహర్, డాక్టర్ ఫైజల్, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ నవీన్, డాక్టర్ అల్లు హేమంత్, డాక్టర్ నవీన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు వి.రాజగోపాల్, జిల్లా అధ్యక్షుడు ఎం.వి ఎన్ వెంకటరావు, సాహితీ స్రవంతి రాష్ట్ర కన్వీనర్ చీకటి దివాకర్, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, ఏపి మెడికల్ రిప్ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు భగవాన్,సుధీర్,. కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి అర్.ఆనంద్, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం శ్రీనివాస, డిగ్రీ కళాశాల అధ్యాపకులు సంఘం నాయకులు జయపాల్, ప్రజాశక్తి సాహితీ సంస్థ ప్రతినిధి.పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# లిబైరిపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చంద్ర శేఖర్ ప్రమాణ స్వీకారం



మెరకముడిదాం అక్టోబరు 15 మేజర్ న్యూస్. మెరకముడిదాం, గుర్ల మండలాలకు సంబంధిన బైరిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గర్భాం గ్రామానికి చెందిన తాడ్డి. చంద్ర శేఖర్, వైస్ చైర్మన్ గా గుర్లమండలానికి చెందిన దాసరి. శివప్రసాద్ లు మార్కెట్ కమిటీ ఆవరణలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి. కళా వెంకట రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రమాణ స్వీకారం కార్య క్రమానికి, గుర్ల , మెరకముడిదాం మండలాలకు సంబంధించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల ప్రాణాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం

### గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్



**పార్వతీపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గిరిజనులు ప్రాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ని కి ఇంత నిర్లక్ష్యం అని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు మూడు రోజు బుధవారం కొనసాగించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ బుధవారం మక్కవ మండలం ఎర్ర సామంత వలస, సోమవారం సాలూరు మండలం మామిడి పల్లి ఆశ్రమ పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులు అనారోగ్యానికి గురై మృతి చెందారని వివరించారు. ఇలా గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతున్నా రాష్ట్ర కూటమి ప్రభుత్వం చాలా నిర్లక్ష్య గా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే గతంలో పనిచేసిన ఏఎన్ఎమ్ లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డైట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందించాలని, సురక్షిత మైన త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీక్ష లో కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మండలం అధ్యక్షులు తీల్ల గౌరీ శంకర్ రావు, సీపీఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.సంగం, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ సభ్యులు కోలక మల్లేష్, గిరిజన నిరుద్యోగ సంక్షేమ సంఘం నాయకులు చందు, గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలగూడబ గ్రామంలో వైయస్సార్ సిపి రచ్చబండ-కోటి సంతకాల ప్రజా ఉద్యమం

### రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడాన్ని ఆపాలని డిమాండ్

### బాలగూడబ గ్రామంలో కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

### ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని బలంగా వ్యతిరేకిస్తున్న బాలగూడ గ్రామ ప్రజానీకం





**పార్వతీపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం, బాలగూడ గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో నేడు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావుకి గణ స్వాగతం పలికిన గ్రామ ప్రజానీకం. గ్రామంలో కోనేటి గట్టు రచ్చబండ వద్ద గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో జోగారావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీకి మళ్లీ పూర్వ వైభవాన్ని తీసువ్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని అందులో బాగంగా బాలగూడ గ్రామంలో పార్టీ కమిటీలు నియామకం చేపట్టడం జరిగినది అని మీ సమక్షంలోనే గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని జగన్ నిర్భయం తీసుకోవడం జరిగినది అని వచ్చేసి మళ్లీ వైసిపి ప్రభుత్వమేనని అందుకు గ్రామ ప్రజలు అందరూ తమ పూర్తి మద్దతు జగన్ కి అందివ్వాలి అని పిలువు ఇవ్వడం జరిగింది. అలానే రాష్ట్రంలో గత మన వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని అందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టి ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరణ చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య విద్యను, వైద్యాన్ని అందివ్వాలన్నది ప్రధాన ఉద్దేశం అని కోరుతూ మన గ్రామ ప్రజలు అందరూ తప్పక సంతకాలు చేసి మీ మద్దతు ఇవ్వాలని ఈ కార్యక్రమం ద్వారా కోరడం జరుగుతుంది అని మాజీ ఎమ్మెల్యే జోగారావు పిలుపు ఇవ్వగా పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సంతకాలను చేసి మద్దతు తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి భూర సూర్యనారాయణ, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథం, బంకురి రవికుమార్, వైఎస్ సర్పంచ్ వర్రీ శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు పెండ రమణ, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, స్థానిక పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనుల జీవనో పాదికి వెదురు సాగు

### - ఏపిఎం కమల కుమారి



**సీతంపేట అక్టోబర్ 15మేజర్ న్యూస్ :** సీతంపేట మండలంలో వెదురు మొక్కలు పంపిణి కార్యక్రమం బుధవారం జరిగింది. ఒక రైతుకి 60 మొక్కలు చొప్పున మొత్తం మండలం నకు 256 రైతులు గుర్తించడం జరిగినది రైతు కి జీవనోపాధి కల్పించుటకు వెదురు సాగు ఉపాధి హామీ ద్వారా మొక్కలు నాటలని సెర్ప్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టారని ఏ పి ఎం కమల కుమారి తెలిపారు. ఈ కార్యక్రమం లో సీసీలు ఏపీఎం భామిని సీతంపేట కమలాకుమారి, చక్రపాణి విఓఏస్ సవర తోటయ్య, రమేష్, కరువయ్య రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉల్లాస్ వలంటీర్ల శిక్షణా కార్యక్రమం : ఎంపీడీవో పైడితల్లి




**గరుగుబిల్లి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంను వాలంటీర్లు విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు మరియు ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో రెండవ విడత నిర్వహించనున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరా స్యులను, అక్షరా స్యులుగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమ ము బుధవారం ముగింపు సందర్భం గా జరిగిన సమావేశంలో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడారు. నిరక్షరా స్యులను అక్షరా స్యులుగా తీర్చి దిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని కోరారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే వాలంటీ ర్లకు ముందుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రచురించబడే పుస్తకాలు సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులో ని పాఠాలను నిరక్షరాస్యులకు బోధించి, ప్రాథమిక అవగాహన పెంచాలని హితవు పలికారు. నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిర్దేశించిన సమయంలోగా చదువు చెప్పాల్సి ఉందని తెలిపారు.

## ఉల్లాస్‌పై వాలంటీర్లు, టీచర్లకు శిక్షణ




**పాలకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతి కార్యాలయం వద్ద 213 మంది వోలంటరీటీచర్స్‌కు నాలుగు బ్యాచ్ లుగా 14 వ తేది నుండి 15 తేదీ వరకు వరకు అక్షర ఆంధ్ర (ఉల్లాస్) ట్రైనింగ్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగిందని కమీషనర్ ఎస్.జే.వి. రత్న రాజు తెలిపారు. సీఎంమ్, పి.దానాలమ్మ ఆధ్వర్యంలో 213 మంది వోలంటరీ టీచర్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగింది. అక్షర ఆంధ్ర ధ్యేయంగా ప్రభుత్వం నిరక్షరాస్యులైన వయోజనులకు విద్యను అందించేందుకు చర్యలు చేపట్టినదని కమీషనర్ ఎస్.జే.వి. రత్నరాజు అన్నారు. ఈ 213 మంది వోలంటరీ టీచర్స్ 2131 మంది నిరక్షరాస్యులకు అక్షరాస్యులుగాతీర్చిదిద్దాలని ఈ శిక్షణలో తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణకు సిఎల్ఆర్‌పిలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# దోమపోటు, ఆకు ఎండు తెగులు పట్ల జాగ్రత్త వహించాలి

### - వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు





**పాచిపెంట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** వరి పంటల లో దోమపోటు మరియు ఆకు ఎండు తెగులు మరియు పాము పొడ తెగులు ఆశించి ఉన్నాయని రైతులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని చర్యలు మండల వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతి రావు అన్నారు. మండలంలో చెరుకుపల్లి మరియు పనుకు వలస గ్రామాలలో వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ దోమపోటు అనేది పిల్ల పురుగులు దశలోనే నివారించు కోవాలని అన్నారు. వందల సంఖ్యలో గుడ్లు పెట్టడం వలన ఉధృత పెరిగినప్పుడు నివారణ చాలా కష్టం అవుతుంది అని తెలిపారు. ఒక్కోసారి పంట నష్టం 70 నుంచి 80 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని కాబట్టి రైతులు వ్యవసాయ సహాయకుల సేవలను వినియోగించుకుని దోమ ఉధృతిని తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలని కోరారు. పిల్ల దోమలు వరి పంట మొదలు వద్ద చేరి రసం పీల్చడం వలన పంట చివర్ల నుండి ఎండు కుంటూ వస్తుందని అన్నారు. ఒక్కోసారి పొట్ట కుళ్ళు తెగులు, పాము పొడ తెగులు, దోమ పోటుతో కలిసి ఉండడం వలన పొట్ట నుంచి వెన్ను సరిగ్గా బయటికి రాకుండా తాలు గింజలు ఎక్కువగా ఉండి దిగుబడి బాగా తగ్గుతుందని తెలిపారు. వీటి నివారణకు డైనోటోఫిరాన్ 250 గ్రాములు, అజాక్సీ స్ట్రోబిన్ 200 మిల్లీ లీటర్ల కలిపి చేను బాగా తడిచేటట్టు పిచికారీ చేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే మూడు నాలుగు రోజులలోనే దోమ ఉధృతి పెరుగుతుందని కాబట్టి రైతులందరూ ఎప్పటికప్పుడు ప్రతి రోజు ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. యూరియా ఎట్టి పరిస్థితులలో ఎక్కువగా వేయకూడదని క్రిమి సంహారిక మందులు పిచికారి చేసిన తర్వాత మాత్రమే యూరియా వేసుకోవాలని తెలిపారు. గాలి బాగా ఆడటం కోసం పాయలు తీసుకుంటే దోమ ఉధృతిని కొంతవరకు నివారించుకోవచ్చని తెలిపారు. ప్రకృతి సేద్యం చేస్తున్న వాళ్లు తూటి కాడ కషాయం పిచికారి చేసుకోవడం ద్వారా దామ ఉధృతిని అరికట్టవచ్చని, పేడ, మూత్రం మరియు ఇంగువ ద్రావణం పిచికారి ద్వారా పాము పొడ ఆకు ఎండు తెగుళ్లను సమర్థవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగమణి, విఏఏ లావణ్య పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయ నిర్మాణకి విరాలు ఇచ్చిన సర్పంచ్ జగన్మోహన్‌రావు



**బలిజిపేట అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మండలం అరసాడ గ్రామంలో దుర్గాదేవి దేవాలయము నిర్మాణం చివరి దశకు ఉన్నందున ర్మానికి తమ వంతు గా అబ్బాడ గ్రామ సర్పంచ్ అక్కెన జగన్మోహన్రావు 10 వేల 116 రూపాయలు గ్రామ యూత్ అధ్యక్షులు పెద్ద సత్యనారాయణకు విరాళంగా అందజేశారు సర్పంచ్ని కలిసిన వారిలో గుల్ల రామకృష్ణ, గుల్ల జనార్ధన, కేశవులు ఉన్నారు.

## స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన టిడిపి పార్టీ నాయకులు కొట్టాన రామకృష్ణ



**సీతానగరం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోట సీతారాంపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను టిడిపి పార్టీ నాయకులు కొట్టాన రామకృష్ణ . పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు. వీఆర్వో ఉదయ్ తదితరులు పంపిణీ చేశారు.ఈమేరకు కొట్టాన రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకం గా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పౌరసర ఫరాల వ్యవస్థలో పారదర్శకంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేయడం జరిగిందని .రేషన్ కార్డుల వినియోగదారుల కు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేయడం జరుగు తుందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పగడ్బందీగా నిర్వహించేందుకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు.సంక్షేమంతో పాటు రాష్ట్ర అభి వృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా రాష్ట్రంలో పాలన సాగు తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ. గ్రామ పెద్దలు టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బుధవారం మాజీ రాష్ట్ర పతి మరియు భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలోని భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహంకు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అదే విధంగా మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూధనరావు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటంకు శాఖ గ్రంధాలయ నిర్వ హకులు మధుసూదనరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ మధుసూధ నరావు మాట్లాడుతూ భారత అంతరిక్ష రంగాన్ని, అనుశాస్త్ర పరిజ్ఞానాన్ని కొత్త పుంతల తొక్కించి మిస్సైల్ మ్యాన్ గా కీర్తి గడించడంతోపాటు భారత రాష్ట్రపతి పదవికి డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం వన్నె తెచ్చార న్నారు.శాఖా గ్రంధాలయంలో గ్రంథా లయ నిర్వహకులు మధుసూదన రావు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థు లు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలి





**పాచిపెంట, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను వెంటనే రద్దు చేయాలని పాచిపెంట మండల కేంద్రంలో బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ నుండి ఎమ్మార్వో కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డి పండు, సతాభి సర్పంచ్ శిల్పజన్ని రామయ్య, గరిసి గుడ్డి సర్పంచ్ ఆనంద్, తంగలం సర్పంచ్ పోయ్ అప్పన్న, మూటకూడు సర్పంచ్ మల్లేష్, గొట్టూరు సర్పంచ్ సింహాచలం, ఎంపీటీసీ చదల రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీధరపు అప్పారావు మాట్లాడుతూ షెడ్యూలు ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల యొక్క అనుమతి లేకుండా డ్రోన్లు పెట్టి సర్వేలు చేసి సర్వే రాలును పాతడం చట్టరీత్యా నేరం అని, ఇటువంటి నవయుగ అదాని పవర్ హైడ్రో పవర్ ప్రాజెక్టు కంపెనీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీసి కేసులను నమోదు చేయాలని అన్నారు. పోరాడి సాధించుకున్నటువంటి జీవోలను గిరిజన హక్కులను కాలరాస్తు ఆగమేఘాల మీద నవయుగ కంపెనీకి 13 నెంబర్ జీవో ఇచ్చి గిరిజనులను ఆదివాసీలందరినను జల సమాధి చేసి గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో ఖనిజ సంపాదన తరలించే కుట్రలో భాగంగా ఇటువంటి నియంత పద్ధతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, పీసా చట్టాన్ని పగడ్బందీగా అమలుచేసి గిరిజన హక్కులు, చట్టాలను కాపాడాలని కోరారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వలన గిరిజలకు ఉపాధి కలుగుతుందని తప్పుడు ఆరోపణలు మానుకొని గిరిజన ప్రాంతాల్లో అడవి తల్లి బాట అని పేరుతో గిరిజనులను ఆడవుల నుండి వెళ్ళగొట్టే కుట్రలు ప్రభుత్వాలు మానుకోవాలని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు పోరాట కమిటీ నాయకులు పండు మాట్లాడుతూ గిరిజనులను జల సమాధి చేసే విధంగా ప్రభుత్వాలు పూనుకోవడం సరైనది కాదని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. ప్రభుత్వాలు గిరిజనుల పక్షాన నిలబడి అటవీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి గిరిజనులకు అభివృద్ధి బాటలో నడిపించాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యురాలు సన్నమ్మ మాట్లాడుతూ అడవిలో ఉన్నటువంటి ప్రకృతి సంపదతో నేటి వరకు బ్రతుకుతున్నామని, దుంపలు, ఆకులు, ఎదురు కంజులు తిని బతికాము, ఈ ప్రాంతం నుంచి వెళ్ళగొట్టడం చూస్తే ప్రాణాలైనా వదులుకుంటాం తప్ప భూములు వదులుకోమని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్లో పెట్టుబడిదారులు లాభాలు తప్ప ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఈ విధంగా కొద్దిమందికి ప్రజలు సంపదని దోచిపెట్టె విధానాలను చేయడం సమంజసం కాదని, ఇప్పటికైనా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేయాలని లేనియెడల హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మిగతా ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు పంచాయతీలకు సంబంధించిన గిరిజన యువత, ప్రజలు పాల్గొన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేసే విధంగా రాష్ట్ర గిరిజన మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. అనంతరం పాచిపెంట మండల తాసిల్దార్ రవికుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తాసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది వాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు జన్ని రామయ్య, మంచాల శ్రీనివాసరావు, పీసా చట్టం ఉప ప్రెసిడెంట్ జర్నీ సుబ్రమణ్యం, శ్రీరాములు, మర్రి రాజు, ముఖి రామస్వామి, గిరిజనులు పాల్గొన్నారు.

## గూగుల్ తో ప్రభుత్వం చరిత్రాత్మక ఒప్పందం : ఎంపీపీ ఉరిటి రామారావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారబోతున్నాయని...అదే విధంగా రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పే అతి పెద్ద ప్రాజెక్టుకు ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకోవడం శుభ పరిణామమని మండల పరి షత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై నమ్మకంతో పలు కంపెనీలు సంస్థలు తమ పెట్టుబడులను పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఈ సంద ర్భంగా ఎంపీపీ రామారావు పేర్కొ న్నారు.విశాఖలో దేశంలోనే ఐటి దిగ్గజ సంస్థ గూగుల్ తో తొలి గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (ఏ1) కేంద్రాన్ని “గూగుల్ ఏఐ హబ్” పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు.దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ సిటీగా విశాఖపట్నం మారుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చు ఈప్రాజె క్టు ద్వారా స్పష్టమవుతోందన్నారు.

గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చేయ డం వల్ల ఉత్తరాంధ్రలో అభివృద్ధి నూతన యుగం ప్రారంభమైందన్నా రు.ప్రపంచ పటంలో విశాఖకు కొత్త గుర్తింపు దక్కిందని ఎంపీపీ రామా రావు పేర్కొన్నారు.గూగుల్ ఏ ఐ హబ్ ఏర్పాటు చేయడం వల్ల దాదాపుగా 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు టెక్నాలజీ ఉద్యోగాలు అభి వృద్ధి కేంద్రంగా విశాఖ రూపు దిద్దుకో నుందని వెల్లడించారు.దీనివల్ల ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందు తుందని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాంకేతిక దృష్టితోనే ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ లాంటి మహాసంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కృషిచేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కు ఎంపీపీ రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : మండల అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్ లు లక్ష్యాలను అధిగమించాలని మండల అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వెలుగు భారతి ఆధ్వ ర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అలాగే వెలుగు కార్యాలయంలో నిరక్షరాస్యులను,అక్షరా స్యులుగా తీర్చిదిద్దేందుకు ఎంపిక చేసిన మెడత వేడుకల్లో 240 మంది వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే వాలంటీర్లకు ముందుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని.పోషించాలన్నారు.ఈనెల 27 నుండి మీకు మ్యాపింగ్ చేయబడిన నిరక్షరాస్యులను వందరోజులలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని.రాష్ట్ర స్థాయిలో ప్రచురించ బడే పుస్తకాలు సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులోని పాఠాలను నిరక్షరా స్యులకు బోధించి, ప్రాథమిక అవగాహన పెంచాలని హితవు పలికారు.

## బాలగుడబ గ్రామ వైసీపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శ

- మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతీపురం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం, బాలగూడబ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు మువ్వల నీలకంఠం నాయుడు నిన్న అకాల మరణం చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం గ్రామానికి వెళ్ళి దివంగత నాయుడు కుటుంబాన్ని పరామర్శించి నాయుడు ఆకస్మిక మరణానికి చింతిస్తూ కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. గొప్ప నాయకుణ్ణి కోల్పోవడం పార్టీకి తీరని లోటని, కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుంది అని భరోసానిస్తూ వారికి ఓదార్పునీ ఇవ్వడం జరిగింది. ఈ పరామర్శలో ఆయనతో పాటు స్థానిక సర్పంచ్ ప్రతినిధి భూర సూర్యనారాయణ, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, వైస్ సర్పంచ్ వర్రీ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతీ యువకులను పారిశ్రామిక వేత్ లుగా తీర్చి దిద్దాల్లన్నదే లక్ష్యం : పిహెచ్ఓ వెంకటి గణేష్



సీతంపేట అక్టోబర్ 15మేజర్ న్యూస్ : ఐటిడి సీతంపేట పరిధిలో ఉన్న 20 మండలాలు హార్టికల్చర్&అగ్రికల్చర్ డిపార్మెంట్ సంబంధించి సీతంపేట పరిధిలో ఉన్న 20 మండలాలు హార్టికల్చర్&అగ్రికల్చర్ డిపార్మెంట్ సంబంధించి మిద్,డి ఏ జుగా, ఆర్టికల్ 275 (1) ఎస్ సి ఏ టి టూఎస్ టి ఎస్ పథకాలు యాక్షన్ ప్లాన్ మరియు అవగాహన కొరకు గిరిజన మండలం ఉన్నటువంటి ఉత్తమ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ఎస్ హెచ్ఓ సంఘాలు మరియు ఎన్ జి ఓ స్ తో ఈరోజు ఐ టిడిఏ ఉద్యాన విభాగంలో ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి వెంకటి గణేష్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది ఈ మీటింగ్ కి హాజరైనారు ఈ మీటింగ్ లో ముఖ్యంగా గిరిజన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దుటకు అవసరమైన ప్రతిపాదనలు మరియు గ్రామాలలో అవసరమగు పథకాలు రూపొందించడం కోసం ఈ మీటింగ్ నిర్వహించడమైనది దీనిలో భాగంగా పుట్టగొడుగుల పెంపకం, పసుపు పంట కోత అనంతరం, పసుపు ఉడకబెట్టి యంత్రాలు సోలార్ డ్రైవర్స్, పసుపు పాలిష్ యంత్రాలు, పసుపు సమగ్ర నిర్వహణ పథకం, ఫారం పాండ్స్, తేనెటీగల పెంపకం వ్యవసాయాంత్రికన్నా పథకములు. గూర్చి చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వెలుగు డిపిఎం రమణ, ఏపీఎం సీతంపేట కమల కుమారి గారు, వెలుగు అసోసియేషన్ సంజీవరావు, ఆర్ట్స్ ఎన్జీవోలాభాల సందీప్, విద్య ఫౌండేషన్ హిరమండలం రమేష్ బాబు, సి డబ్ల్యూ స్ ఫౌండేషన్ కే రామలక్ష్మి, బ్రెడ్స్ ఫౌండేషన్ . జగన్, సి ఏ వి స్ హిరమండలం దిలీప్ కుమార్ మొదలగు వారు హాజరైనారు., ఆర్టికల్ 275 (1) పథకాలు యాక్షన్ ప్లాన్ మరియు అవగాహన కొరకు గిరిజన మండలం ఉన్నటువంటి ఉత్తమ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సంఘాలు మరియు %చీ+హా% తో ఈరోజు ఐ టి డి ఏ ఉద్యాన విభాగంలో ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి ఆధ్వర్యంలో సుమారు 30 మంది ఈ మీటింగ్ కి హాజరైనారు ఈ మీటింగ్ లో ముఖ్యంగా గిరిజన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దుటకు అవసరమైన ప్రతిపాదనలు మరియు గ్రామాలలో అవసరమగు పథకాలు రూపొందించడం కోసం ఈ మీటింగ్ నిర్వహించడమైనది దీనిలో భాగంగా పుట్టగొడుగుల పెంపకం, పసుపు పంట కోత అనంతరం, పసుపు ఉడకబెట్టి యంత్రాలు సోలార్ డ్రైవర్స్, పసుపు పాలిష్ యంత్రాలు, పసుపు సమగ్ర నిర్వహణ పథకం, ఫారం పాండ్స్, తేనెటీగల పెంపకం వ్యవసాయాంత్రికన్నా పథకములు. గూర్చి చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వెలుగు డిపిఎం రమణ, ఏపీఎం సీతంపేట కమల కుమారి, వెలుగు అసోసియేషన్ సంజీవరావు, ఆర్ట్స్ ఎన్జీవో, సందీప్, విద్య ఫౌండేషన్ హిరమండలం రమేష్ బాబు, ఫౌండేషన్ కే.రామలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

# చదువులకు పంపిస్తే.. శవాలను ఇంటి పట్టిస్తున్నారు..

- వైద్యుల నిర్లక్ష్యానికి మరో గిరిజన విద్యార్థి మృతి - మన్యం జిల్లా యర్రసామంత వలస ఆశ్రమం పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థి మృతి
- అధికారుల వచ్చే వరకు విద్యార్థి మృతదేహం కననం చేయని వైనం - ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్న డిటి డబ్ల్యూ ఓ , విజయశాంతి
- వరస మరణాలు సంభవిస్తున్న చలించిన ప్రభుత్వం - బోరున విలిపిస్తున్న విద్యార్థి కుటుంబ సభ్యులు






**మక్కువ, అక్టోబర్ 15,(మేజర్ న్యూస్) :** కంటికి రెప్పలా కాపాడుకున్న తమ పిల్లలను చదువులకని ఆశ్రమ పాఠశాలకు పంపిస్తే.! విద్య , వైద్య అధికారం నిర్లక్ష్యం కారణంగా తమ పిల్లలను శవాలను చేసి ఇండ్లకు పంపిస్తున్నారని గిరిజన కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా విద్యార్థులను ఆశ్రమ పాఠశాలలకు చదువుల నిమిత్తం పంపించేందుకు గిరిజన కుటుంబాలు భయాందోళన చెందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి మరో గిరిజన విద్యా కుసుమ ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వరుసర మరణాలు సంభవిస్తున్న ప్రభుత్వం చలించకపోవడంతో తమ పిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ పిల్లలను.. ప్రయోజకులను చేస్తారని పాఠశాలకు పంపిస్తే.? తమ పిల్లల శవాలను మా ఇళ్లకు పంపించడం సమంజసమా.! అని మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబీకుల రోదిన అక్కడ వారికి కంటతడి పెట్టించింది. వివరాల్లోకెళ్తే.. పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలంలో యర్ర సామంత వలస ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న తాడంగి చిన్నారి (11) అనే గిరిజన విద్యార్థి అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మండలంలో పనసభద్ర గిరిజన పంచాయతీ పరిధిలో గల మూల వలస గిరిజన గ్రామానికి చెందిన తాడంగి మోగిరి , కాంతమ్మ కుమారుడు తాడంగి చిన్నారి , అదే పంచాయతీ పరిధిలో గల యర్ర సామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 13వ తేదీన విద్యార్థి అనారోగ్యానికి గురైయ్యాడని పాఠశాల నుండి తల్లిదండ్రులకు సమాచారం అందించినట్టు మృతి చెందిన విద్యార్థి తల్లి దండ్రులు తాడంగి మోగిరి , శాంతమ్మ తెలిపారు. పాఠశాల వర్గాల సమాచారం మేరకు హుటాహుటిన తమ కుమారుడిని శంబర పిహెచ్సికి , తదుపరి పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించగా , ఏ విధమైన రోగం లేదని ఆసుపత్రి వైద్యులు తెలిపినట్టు వారు తెలిపారు. అప్పటికి బాలుడు అనారోగ్యానికి గురి కావడంతో విజయనగరం ఆస్పత్రికి తరలించగా మలేరియా సోకినట్టు వైద్యుల నిర్ధారించారు. వ్యాధి ముదరడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కి తరలించాలని వైద్యులు సిఫార్సు చేశారు. వైద్యుల సిఫార్సు మేరకు విశాఖ కేజీహెచ్ తరలించారు. వైద్య సహాయం పొందుతూ బుధవారం తెల్లవారు జాము మూడు గంటలకు బాలుడు తాడంకి చిన్నారి మృతి చెందాడని వారు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడు మృతదేహాన్ని బుధవారం ఉదయం స్వగ్రామమైన మూల వలస తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రైతు కూలి సంఘం కార్యదర్శి తో పాటు ఏఐఎస్ఎఫ్ సభ్యులు అక్కడ చేరుకున్నారు. అధికారులు వచ్చి బాలుడు మరణం పై తగు విచారణ చేపడితే గాని మృహదేహాన్ని తీసుకు వెళ్ళేది లేదని ఊరి చివర మృతదేహంతోపాటు గ్రామస్తులందరూ చేరుకున్నారు. ఇంతలో ఏ టి డబ్ల్యూ ఓ అక్కడికి చేరుకున్నారు. తదుపరి డి టి డబ్ల్యూ విజయశాంతి చేరుకొని బాలుడు మృతదేహం వద్ద సంతాపం తెలిపారు. బాలుడు మృతి పై తగు విచారణ చేపట్టాలని ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు వర్మ డిమాండ్ చేశారు.

**బాలుడు మృతికి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం : (దంతులూరి వర్మ , రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి)**

గిరిజన విద్యార్థి తాడంగి చిన్నారి మృతికి కేవలం వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం . బాలుడికి సరైన వైద్య పరీక్షలు జరపలేదు. మెరుగైన వైద్యం కూడా అందించకపోవడమే బాలుడు మృతి చెందాడు. తీరా చనిపోయిన తర్వాత కిడ్నీ ఫెయిల్ అయిందని తెలపడం ఆశ్చర్యంగా ఉంది. ఆశ్రమం పాఠశాలలో ఏఎన్ఎం లను నియమించకపోవడంతో విద్యార్థులకు కనీస వైద్యం అందక వరుస మరణాలు సంభవిస్తున్నాయి. ఏఎన్ఎం లను ఆశ్రమం పాఠశాలలో నియమిస్తానని , ఈ ప్రాంతం నుండి ఎన్నికైన గిరిజన మంత్రి ఇచ్చిన హామీ ఇంకా అమలు చేయకపోవడం దురదృష్టకరం. మృతి చెందిన గిరిజన బాలుడు తాడంగి చిన్నారి కి సరైన వైద్యం అందించకపోవడంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి. ఆశ్రమం పాఠశాలలో తాగునీటి సదుపాయం , వసతి సదుపాయం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. ఇక ముందైన ఇటువంటి సంఘటనలు జరక్కుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

**ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాం : (డిటిడబ్ల్యూవో , విజయశాంతి)**


ఆశ్రమం పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతాము. సచివాలయ ఏఎన్ఎం లకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ప్రతి లక్ష్మీవారం విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ చేస్తున్నారు. నెలకు ఒకమారు వైద్యాధికారి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం ద నియామకాలకు ఇప్పటికే మంత్రి దృష్టిలో పెట్టడం జరిగింది. త్వరితగతిన నియమకాలు చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. ఆశ్రమం పాఠశాలలో ఆర్వో ప్లాంట్లు , మరుగుదొడ్లు మరమ్మతులకు ఇప్పటికే 90 కోట్లు మంజూరైనాయి. ఈ మేరకు చర్యలు చేపడుతున్నాము. ఇదిలా ఉండగా విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని ఏ టి డబ్ల్యూ ఓ , ఆర్ కృష్ణవేణి, ఎంఈఓ శ్యాంసుందర్రావుతో పాటు పలు ఉపాధ్యాయులు మూల వలస చేరుకున్నారు. మృతి చెందిన బాలుడు మృతదేహాన్ని సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## నాణ్యత మరియు ఆవిష్కరణలకు నిబద్ధతను ప్రదర్శిస్తూ CCQC 2025లో అదానీ గంగవరం పోర్ట్ బంగారు మరియు వెండి పతకాలను గెలుచుకుంది




**గాజువాక, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని తూర్పు తీరంలో అత్యంత లోతైన అన్ని వాతావరణాలకు అనువైన ఓడరేవు అయిన అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ ( ఏ జి పి ఎల్ ), విశాఖపట్నం చాప్టర్‌లోని క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (QCFI) నిర్వహించిన ౨25వ చాప్టర్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్స్ (CCQC 2025)లో బంగారు మరియు వెండి పతకాలను సాధించింది . "ఆత్మ నిర్భర్ విక్షిత్ భారత్ కోసం క్వాలిటీ కాన్సెప్ట్స్" అనే ఇతివృత్తం దీని లక్ష్యం. ESD-MBU బృందం ఆటోమేషన్‌పై దృష్టి సారించిన వారి ప్రాజెక్ట్ కోసం బంగారు పతకాన్ని గెలుచుకుంది, ఇది కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరిచింది మరియు మాన్యువల్ ఆధారపడటాన్ని తగ్గించింది. కార్యాలయ భద్రత మరియు పర్యావరణ ప్రమాణాలను మెరుగుపరిచిన వారి వినూత్నమైన చిందటం నిర్వహణ పరిష్కారం కోసం టీమ్ ESD యార్డ్ రజత పతకాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, CCQC 2025లో మా బృందాలు ప్రదర్శించిన అద్భుతమైన పనితీరు పట్ల మేము చాలా గర్వపడుతున్నాము. ఈ అవార్డులు అదానీ గంగవరం పోర్ట్‌ను నడిపించే ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. నాణ్యత, స్థిరత్వం మరియు కార్యాచరణ సామర్థ్యం పట్ల మా నిబద్ధత ఆత్మ నిర్భర్ మరియు విక్షిత్ భారత్ అనే జాతీయ దార్శనికతకు అనుగుణంగా కొనసాగుతోంది. మా శ్రామిక శక్తిని శక్తివంతం చేయడం మరియు సేవా బట్వాడా మరియు పర్యావరణ బాధ్యతను పెంచడానికి అత్యాధునిక పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంపై మేము దృష్టి సారించాము" అని అన్నారు.

## బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్టుగా కర్ణం రెడ్డి నర్సింగరావు



**గాజువాక, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మీడియా ద్వారా వివరిస్తానని కరణం రెడ్డి నరసింగరావు తెలిపారు. బిజెపి పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుగా గాజువాక బిజెపి కన్వీనర్ గా పనిచేస్తున్న కర్ణం రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ మధుకర్ జికి, జిల్లా అధ్యక్షులు పరశురామరాజుకి ధన్యవాదములు తెలిపారు. రాష్టం లో, జిల్లాలో బీజేపీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని కర్ణం రెడ్డి స్పష్టం చేశారు.

## యువతకు భవిష్యత్తు కూటమి తోనే

### విశాఖలో 15 మిలియన్ డాలర్లతో గూగుల్ భారీ పెట్టుబడి



**గాజువాక, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వడ్లపూడిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జగన్ మాట్లాడుతూ మోదీ సర్కార్ కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అనంతరం గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల యువతకు భారీ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించ గలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు సిరిసిపల్లి కనకరాజు,బొడ్డేటి సత్తిబాబు, ఆనంద్ కుమార్, ద్రోణాద్రి అప్పలనాయుడు, సిరిసిపల్లి అప్పలరాజు, కర్రి కృష్ణ, వై నాగేశ్వరరావు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, కోరుకొండ శ్రీధర్, సుందర్ సునీల్, సన్యాసిరావు, బొండా అప్పలనాయుడు,మరిసా శ్రీను, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాకలో కానరాని వైసిపి

**- అధికార కూటమిని దుర్కోవడంలో సత్తా లేదా?**
**-పార్టీ పిలుపుమేరకు అరకొరగా కార్యక్రమాలు - అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అంశంపై కానరాని పోరాటం- అధినేతను తిట్టినా పట్టించుకోని వైనం**
**- ప్రసార మాధ్యమాలను పట్టించుకోని ఇన్చార్జి- దాంతో ప్రజలకు చేరని వైసిపి కార్యక్రమాలు**

**గాజువాక ప్రతినిధి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** గాజువాకలో ప్రతిపక్ష వైసిపి అధికార కూటమిని ఎదుర్కోవడంలో ఎందుకు విఫలమవుతున్నదని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్ అభిమానులు మల్ల గుల్లాలు పడుతున్నారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో గాజువాక వైసిపి ఇన్చార్జి వెనకడుగు వేయడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాది. మద్యం కుంభకోణంపై పార్టీ ఇచ్చిన పిలుపు కోసం అరకొరగా జనాలను తీసుకువెళ్లడం, పలు పత్రికలలో కవరేజ్ లేకపోవడం పార్టీ వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. పార్టీ కార్యక్రమాల కోసం ఎటువంటి పత్రికా సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారి తీస్తున్నది. ఒకవేళ ఎటువంటి సమావేశం పెట్టినా అధిక శాతం పత్రికలకు తెలియక పోవడం విశేషం. వైఎస్ఆర్సిపి పార్టీ ఎన్నికలలో ఓటమి చెందినప్పటికీ తన తీరు మార్చుకోకపోవడం, అన్ని పత్రికలకు సమాచారం ఇవ్వకపోవడం ఒక్క గాజువాక లోనే జరుగుతున్నాదని విలేకరులు గుసగుసలాడుతున్నారు. పార్టీ పేపరు, కొన్ని యూట్యూబ్ చానల్స్ తప్ప మిగిలిన పత్రికలు, చానల్స్ గాజువాక వైసీపీ ఇన్చార్జికి కనబడకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఇదంతా ఒక ఎత్తు అయితే పెద గంట్యాడ పరిసర గ్రామాల ప్రజలు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా సంఘటిత మవుతున్నారు. వారికి సంఘీభావంగా వామపక్షాలు, ప్రజా సంఘాలు తమ మద్దతు తెలిపాయి. అయితే ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఇప్పటివరకు ఎటువంటి కార్యాచరణ రూపొందించకపోవడం విశేషం. ప్రజాభిప్రాయ సేకరణ జరిగిననాడు అధికారులతో చర్చలలో పాల్గొన్న వైసీపీ ఇన్చార్జి ఇప్పటి వరకు నోరెత్తకపోవడం కార్యకర్తలను ఆందోళనకు గురి చేస్తున్నది. తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పులి లక్ష్మీబాయి, తెలుగు యువత, టి ఎన్ టి యు సి, బిజెపి నాయకులు, జనసేన కు చెందిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, కార్పొరేటర్ వంశీ రెడ్డి, ఒకరో ఇద్దరో వైసీపీ అభిమానులు అంబుజా సిమెంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అయినప్పటికీ ప్రతిపక్ష వైసిపిలో చలనం లేదు. అధికార కూటమి ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నప్పటికీ వైసీపీ నోరు మెదపడం లేదు. పార్టీ పటిష్టతకు అందివచ్చిన అవకాశాలను కూడా జారవిడుచుకోవడంలో వైసీపీకి సాటి ఎవరూ లేరని పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాజువాక టిడిపి నాయకులు వైసీపీ అధినేత జగన్ ను తరచూ విమర్శిస్తున్నప్పటికీ గాజువాక వైసీపీ నాయకులకు ముఖ్యంగా ఇన్చార్జికి చీమకుట్టినట్లయినా లేకపోవడం పట్ల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పార్టీ నాయకులు ఇప్పటికైనా మేలుకొని గాజువాకలో వైసీపీ పార్టీ పటిష్టతకు తగు చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పెదగంట్యాడ ప్రాంతంలోని వార్డులలో గత జీవీఎంసీ ఎన్నికలలో వైసిపి ఓటమి పాలయ్యింది. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా ప్రజలతో మమేకమై పోరాటం చేస్తే రానున్న జీవీఎంసీ ఎన్నికలలో వైసీపీకి గెలుపు అవకాశాలు ఉంటాయి. లేకపోతే చరిత్ర పునరావృతం అవుతుంది. వైసిపి అధిష్టానం, ఇన్చార్జులు, జిల్లా నాయకులు గాజువాకలో వైసిపి ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని పార్టీ అభిమానులు కోరుతున్నారు.




**భీమిలి సముద్ర తీరంలో జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సైకత శిల్పం..**

దేశవ్యాప్తంగా జీఎస్ట తగ్గింపు పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాణిజ్య పన్నుల శాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు భీమిలి తీరంలో సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. అది పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

## ఆదర్శ గ్రౌండ్లో బాణసంచా అమ్మకాలకు అనుమతులు ఇవ్వవద్దు

### - 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత



**గాజువాక, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** ఉడా కాలనీ ఆదర్శ గ్రౌండ్లో బాణసంచా అమ్మకాలకు అనుమతులు ఇవ్వవద్దంటూ 73 వ వార్డు కార్పొరేటర్ భూపతి రాజు సుజాత అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ స్థలంలో ఐదు కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మాణం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే మొదటి అంతస్తు నిర్మాణం పూర్తయి మిగిలిన అంతస్తుల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. దీపావళి బాణసంచా విక్రయాల వల్ల నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని, పరిసర ప్రాంతాల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. కావున జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, సంబంధిత న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ సిఐ, గాజువాక జోనల్ కమిషనర్ బాణసంచా విక్రయాలకు అనుమతులు ఇవ్వవద్దంటూ సుజాత అభ్యర్థించారు. ఈ మేరకు ఆయా అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. బుధవారం ఆదర్శ గ్రౌండ్ ను సుజాత, స్థానిక ప్రజలు సందర్శించారు.

## ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్. జి.ఎఫ్) క్రీడా పోటీలు



**అనందపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** ఈనెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు వివిధ స్థాయిల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆనందపురం మండలంలో జరుగును మండల స్థాయి పోటీలు ఈనెల 17, 18 తేదీలలో, ఐదు మండలాల డివిజన్ స్థాయి పోటీలు 21 నుండి 23 వరకు జరపబడును , అండర్ 14 అండర్ 17 వయస్సు విభాగాలలో బాలురు బాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తారు. అక్టోబర్ 17న బాలురకు 18న బాలికలకు పోటీలు జరుగుతాయి. మండల, డివిజన్ స్థాయిల్లో బాలబాలికలకు కబాడీ కోకో, వాలీబాల్, బ్యాట్మెంటన్, యోగ, అదల్టిక్స్, చెస్ విభాగాలలో పోటీలు జరుగుతాయి. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోటీలలో పాల్గొనడానికి అర్హులు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఎలిజిబులిటీ ఫారం ను తప్పకుండా సమర్పించాలని హెడ్మాస్టర్ జడ్.పి.హెచ్.ఎస్ ఆనందపురం కె . కామేశ్వరరావు ఓ ప్రకటనలో

## ఏయూ గ్రౌండ్ లో పార్టనర్ షిప్ సమ్మిట్ పనులు పరిశీలించిన కలెక్టర్

**విశాఖ సిటీ, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** నవంబర్ 14 ,15 తేదీలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే పార్టనర్ షిప్ సమ్మిట్ ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. సమ్మిట్ నిర్వహణలో తీసుకోవలసిన చర్యలు, చేపట్ట వలసిన ఏర్పాట్లపై కలక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు , రాష్ట్ర మంత్రులు సమ్మిట్ లో పాల్గొనేందుకు వచ్చే మార్గాలను, డెలిగేట్స్, ఇతర ప్రముఖులు పాల్గొనేందుకు వచ్చే వారికి చేపట్టవలసిన ఏర్పాట్లను, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.

**నేడు గ్రేట్ విశాఖ షాపింగ్ ఫెస్టివల్:**

జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 19వరకు నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ కోరారు. వివిధ రంగాలకు చెందిన వ్యాపార సంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న స్టాళ్లు పరిశీలించారు. 60 పైగా షాప్ లు యేర్పాటు జరుగుతుంది. ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు జరుగు తుందన్నారు. జిఎస్టీ తగ్గిన నేపధ్యంలో మార్కెట్ ధర కంటే తక్కువ రేటు కు ఫెస్టివల్ లో లభిస్తాయని,విశాఖ ప్రజలు వినియోగించు కావాలని కోరారు. దీపావళి ఫెస్టివల్ బాణసంచా సామాగ్రి విక్రయించే స్టాల్స్ ను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం రోడ్డుకు అవతలవైపు ఉన్న మైదానాన్ని వినియోగించుకునేలా అధికారుల చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కలక్టర్ పరిశీలనలో స్టేట్ జీఎస్టీ అదనపు కమిషనర్ ఎస్. శేఖర్, టూరిజం అధికారిణి జె. మాధవి, జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, సిఐఐ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ ఈ పి 2020 ను రద్దు చేయాలి



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 రద్దు చేయాలని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ యూ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. సుబ్బయ్య అన్నారు. బుధవారం విశాఖ పబ్లిక్ లైబ్రరీలో పిడిఎస్ఓ విశాఖ జిల్లామ హాసభ ఘనంగా జరిగింది. అధ్యక్షులు పి. విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ బి. సుబ్బయ్య మాట్లాడుతూ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అనేది మేడి పండు లాంటిదన్నారు. ప్రజలకు విద్యను దూరం చేస్తూ చౌకబాబు లేబర్ గా మార్చుడానికి సహాయపడుతుందన్నారు. సర్టి ఫికేట్ కోర్సు, డిప్లొమా, డిగ్రీ హానర్స్ డిగ్రీ కోర్సులను తీసుకువచ్చారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు డిగ్రీలో చేరొచ్చని లేదా మానివేయవచ్చని చెబుతూ ఉచిత విద్యను దూరం చేస్తున్నారన్నారు. వివధ కోర్సులు ఉండే విశ్వవిద్యాలయాలు, 50 వేల కళాశాలలు, 15 వేల కళాశాలలు క్రమబద్ధీ కరణ పేరుతో తగ్గించడం విద్యార్థులు తక్కువ ఉండే కళాశాలలు మూసివేయడం పేద విద్యార్థుల చదువు దూర చేయడమేనన్నారు. ఒకే రకమైన సబ్జెక్ట్ బోధిస్తున్న ఐ.ఐ.టి, ఐఐఎమ్, ఐఐఐటి మొదలగు సంస్థలను బహుళ కోర్సుల సంస్థలుగా ఉన్నతీకరించడం, విదేశీ సంస్థలు తమ విద్యాసంస్థలను భారతదేశంలో స్థాపించుకోడానికి అనుమతినీయడం, యు.జి.సి మరియు ఎఐసిటిఇ వంటి ప్రభుత్వ సంస్థలను రద్దుచేసి హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా హేచ్ సి రూపొందించి, దానికి అదుపు చేసే అధికారం లేకుండా చేసి, కేవలం అనుమతించే దానిగా మార్చుడం చేశారు. 2010 లో విదేశీ విద్యాబిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు విదేశీ విశ్వవిద్యాలయాలను ఆహ్వానిస్తోంది. ఆచరణలో ఉన్నత విద్యకు సంబంధించిన ఈ ప్రతిపాదనలు రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య సాంఘిక, ఆర్థిక అసమానతలను మరింత పెంచుతాయి. విద్య అనేది ప్రజలకు మంచి చేసేదనీ, దానిలో లాభాలు వెదకటాన్ని అదుపు చేయాలనీ ఎన్ ఈ పి 2020 అంగీకరిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఫీజుల విషయంలో క్రమబద్ధీకరణ వుంది. కాని వాటి లాభార్జన తగ్గించడంలో మాత్రం నిస్సహాయులుగా వున్నారు. స్థాయి పెంచిన కళాశాలలకు, సిలబస్ రూపొందించుకోవడంలో, డిగ్రీలు ఇవ్వడంలో స్వాతంత్ర్యం వున్నట్లుగానే, ఫీజులను నిర్ణయించుకోవడంలోనూ స్వేచ్ఛ వుంది. ఉన్నత విద్యాసంస్థల గ్రూపులకూ, విశ్వవిద్యాలయాలకూ అది దానకర్ణుల విరాళాలను అంగీకరిస్తోంది. ఈనాడు భారతదేశంలో అతి తక్కువ పెట్టుబడితో అత్యధికమైన లాభాలు గడించే వ్యాపారంగా విద్య మారిందన్న విషయం అందరికీ తెలిసినదే. సెక్యులర్, ఫెడరల్, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా, విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణకు అనుకూలంగా వున్న జాతీయ విద్యావిధానం 2020ని వ్యతిరేకించాలని, ప్రజలందరికీ సమానంగా విద్యనందించే కామన్ స్కూల్ విధానానికై విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్ మాట్లాడుతూ ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, న ర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం ద్వారా 1500 ఎంబీబీఎస్ సీట్లు ప్రభావితమవుతాయి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ కోటాను 50 శాతం తగ్గించి, 50 శాతం సీట్లను మార్కెట్ రేట్లతో విక్రయించడం వల్ల ఫీజులు అమాంతం పెరుగుతున్నాయి. జగన్ ప్రభుత్వం నాబార్డ్ నిధులతో 8500 కోట్లతో 17 కళాశాలల నిర్మాణానికి చొరవ తీసుకున్నప్పటికీ, 2023లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 5 కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం 2024లో పులివెందులను తిరస్కరించి, 80 శాతం నిర్మాణం పూర్తైన 10 కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లను రద్దు చేయమని ఎన్ఎంసికి లేఖ రాసింది. ఇది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం జీవో 107, 108 ద్వారా సెల్ఫ్-ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసింది. 2027-28 నాటికి మదనపల్లె, ఆదోని, మార్కాపురం, పులివెందుల కళాశాలలను పిపిపిలో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఫీజులు ఏడాదికి 8 లక్షల వరకు, ఎంబిబిఎస్ కోర్సుకు అరకోటి రూపాయల వరకు ఖర్చవుతాయని, అదే ప్రభుత్వ కళాశాలలైతే 5 లక్షలతో సరిపోతుందని, ప్రభుత్వం పారదర్శకత లేకుండా, కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు పన్నుతోందని, చిత్తూరులో అపోలో సంస్థ ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగిస్తూ కొత్త ఆసుపత్రి నిర్మించకపోవడం, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఫీజులతో అరకొర వైద్యం అందడం సామాన్యులకు నష్టం కలిగిస్తోందన్నారు. ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉందని, పిపిపి నిర్ణయాన్ని ఉపసంహరించాలని" అన్నారు. జిల్లా కార్యదర్శి వి లక్ష్మి మాట్లాడుతూ డావి.ఎస్.కృష్ణా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు నిర్మించాలని, ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు సరిపడా నూతన ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన జిల్లా కమిటీ ఎన్నికలో అధ్యక్ష కార్యదర్శులుగా పి. విశ్వనాథ్, వి. లక్ష్మి ఉపాధ్యక్షులుగా సతీష్ కుమార్, సహాయ కార్యదర్శిగా యు. జానకి, కోశాధికారిగా యమున, జిల్లా కమిటీ సభ్యులుగా లక్ష్మణ్, భాగ్య, తేజ, తులసి, దుర్గా ప్రసాద్, వసంత్ ఎన్నికయ్యారు.

# ఏటికొప్పాక లక్క బొమ్మలు అంటే ఎంతో ప్రత్యేకత

## : ఎమ్మెల్సీ నాగబాబు



**అచ్చుతాపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం యలమంచిలి మండలం మేజర్ పంచాయతీ అయిన ఏటికొప్పాకలో లక్కబొమ్మలను పరిశీలించి,హస్త కళాకారులతో ముఖాముఖిలో పాల్గొన్న ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నాగబాబుకి యలమంచిలి జాతీయ రహదారి వద్ద జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఏటికొప్పాక లక్కబొమ్మలంటే ప్రపంచంలోనే ప్రఖ్యాతి అని కొనియాడారు. కానీ, ఇటువంటి బొమ్మలను తయారు చేసే హస్త కళాకారుల సమస్యలను తెలుసుకునేందుకు వచ్చానన్నారు. కాగా హస్తకళాకారులు తమకు 45 సం.రాలు దాటిన తర్వాత బ్యాక్ పెయిన్ వస్తుందని దానికి సంబంధించి పెన్షన్ మంజూరు చేయాలని కోరగా,వారి కూటమి ప్రభుత్వం.వైద్యానికి సంబంధించి రూ. 25లక్షలు ఇస్తామంటూ ప్రకటించారు. అలాగే హస్త కళాకారుల సంక్షేమం,వారి జీవన స్థితిగతులను అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం తరుపున ప్రధాని నరేంద్ర మోడీతో పాటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ ,సంబందిత శాఖా మంత్రి వర్యులంతా కృషి చేస్తారన్నారు.అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏటికొప్పాకకు నాగబాబు వచ్చి,హస్త కళాకారుల సమస్యలు పరిశీలించి హామీ ఇచ్చి వెళ్లారని,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకా 15 నెలలు పూర్తవ్వడంతో నాగబాబు గారు మరలా ఎంతవరకు కళాకారుల అభివృద్ధి జరిగిందని చూడటానికి రావడం సంతోషంగా ఉందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గూగుల్ సెంటర్ పేరుతో తమ భూములను స్వాధీనం చేసుకోవడం తగదని దళిత రైతులు ఆందోళన

**ఆనందపురం, అక్టోబర్ 15, మేజన్‌న్యూస్:** తర్లువాడ గ్రామానికి చెందిన దళిత రైతులు తమ పచ్చని సాగుభూములను 'గూగుల్ సెంటర్' పేరుతో స్వాధీనం చేసుకోవడం తగదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.



మంగళవారం ఆర్డీవో సంగీత్ మాధుర్, ఎసిపి అన్నిప్పు నరసింహమూర్తి, తహసిల్దార్ శీను బాబు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్రకృతిని ధ్వంసం చేసే ఇలాంటి సెంటర్లు వ్యవసాయ భూములపై కాకుండా ప్రత్యేక పరిశ్రమ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి అని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు గూగుల్ సెంటర్ కోసం భూములను తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ "భూములు ఉద్యోగాలు వద్దు మా పంటభూములు మాకే కావాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సంగీత్ మాధుర్ మాట్లాడుతూ భూములు ఇచ్చినట్లయితే తగిన నష్టపరిహారం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాంఅని చెప్పినా, రైతులు తిరస్కరించారు. భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ గూగుల్ సెంటర్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించనున్నారన్న సమాచారం అందడంతో రైతులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ర్యాలీ రైతు భూముల వైపు మళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ జీవనోపాధి ఇచ్చే సాగుభూములను విడిచి పెట్టం. భూములు జోలికొస్తే ఎంతవరకైనా పోరాటం చేస్తాంఅని హెచ్చరించారు. రైతులు తమ భూములను కాపాడుకునే దిశగా సాగుభూములు మా జీవనాధారం అంటూ ఆందోళన కొనసాగించారు. కార్యక్రమంలో సిపిఎం భీమిలి జోన్ సహాయ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు దళిత రైతులు పాల్గొన్నారు.

# విశాఖకు గూగుల్ రాకతో గాజువాక నియోజకవర్గం తెలుగుయువత సంబరాలు



**గాజువాక, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరంలో గూగుల్ సంస్థ 1,40,000 కోట్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనుండటంపై తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. పాత గాజువాక కూడలిలో నియోజకవర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. ఈ చారిత్రాత్మక ఒప్పందం పట్ల గాజువాక యువత హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గాజువాక కూడలిలో బాణాసంచాలు పేల్చి యువత సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టును తీసుకురావడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటి రాజు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు (చిరంజీవి), మార్కెటింగ్ డైరెక్టర్ రాంబాయి , రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్, జనసేన సీనియర్ నాయకులు గంధం వెంకట్రావు, కరణం కనకారావు, బిజెపి నాయకులు కృష్ణంరాజు, గాజువాక తెలుగు యువత అధ్యక్షులు ఎం.గణపతి, ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, అలాగే మహిళలు, యువత, కూటమి నాయకులు కార్యకర్తలు 3పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్ల జోలికి వెళ్లొద్దని యువకుడు పాదయాత్ర



**(విశాఖపట్నం : మేజర్ న్యూస్)**

అత్యాశకు పోయి క్రికెట్ బెట్టింగ్ల మాయలోపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దంటూ విశాఖ నగరానికి చెందిన ఓ యువకుడు ఫ్లెక్సీ చేతబూని మంగళగిరికి పాదయాత్ర ఆరంభించారు. మల్కాపురానికి చెందిన సరిపల్లి సాయికుమార్కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతను డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వివిధ బెట్టింగ్ యాప్ల ద్వారా సుమారు రూ. 8లక్షల వరకు పోగొట్టుకుని అప్పుల పాలయ్యాడు. తనలా ఎవరూ బెట్టింగ్లకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోకూడదని ఈనెల 5వ తేదీన రాత్రి మల్కాపురం నుంచి మంగళగిరి వరకు దాదాపు 400 కి.మీ. పాదయాత్రకు శ్రీకారం చుట్టాడు. జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి విన్నవిస్తానన్నారు. ప్రభుత్వం స్పందించి బెట్టింగ్యాప్లను రద్దుచేసేలా చర్యలు తీసుకోవాలని యువకుడు ముక్తకంఠంతో కోరాడు.

# 'మత్స్యకారుల' ఆనందానికి 'కొత్త' రెక్కలు

**– ఆధునిక బోట్లు, ఇంజన్లతో ఆర్థిక ప్రగతికి బాటలు**

**: ఎమ్మెల్యే గొండు శంకర్**

**గార, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం మొగదాలపాడు గ్రామంలో బుధవారం నాడు శ్రీకూర్మం, మొగదాలపాడు, బలరాంపురం గ్రామాలలోని మత్స్యకారులకు కొత్త నైలాన్ వలలు, నూతన బోట్ల ఇంజన్లను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది.

**'ఋణం తీర్చుకుంటా'**

మొగదాల పాడు గ్రామం తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ మద్దతు ఇస్తోందని ఆయన అన్నారు. అందుకే మొగదాలపాడు గ్రామ రెవెన్యూ సమస్యలను తన హయాంలోనే పరిష్కరించి గ్రామ ప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. గ్రామంలో స్మశానానికి ఉన్న సమస్యలు, రింగ్రోడ్డు ఏర్పాటు, తారు రోడ్డు నిర్మాణం వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో, మంత్రి లోకేష్ యువ నాయకత్వంలో, మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుల సహకారంతో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావించిన అంశాలకు ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున మద్దతు రావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కొత్త ఇంజన్లు,



నైలాన్ వలలు మత్స్యకారుల ఆదాయాన్ని పెంచి, వారి జీవితాలకు కొత్త రెక్కలు తొడుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**జీఎస్టీపై అవగాహన కల్పన**

అంతకుముందు, శాసనసభ్యులు గొండు శంకర్ కళింగపట్టణంలో పర్యటించి, జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపులపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పన్ను రాయితీలు సామాన్యులకు ఊరటనిచ్చి, ఆర్థిక భారం తగ్గించాయని, ప్రజలు దీనిని ఒక పండుగలా ఆనందిస్తున్నారని అన్నారు. ఈ మార్పులపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు జీఎస్టీ శాఖ, పరిశ్రమల శాఖ, సహకారంతో బుధవారం తీరంలో సైకత శిల్పంతో వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బల్క్ డ్రగ్స్ రద్దు చేయాలి



**– రాజయ్యపేట మత్స్యకారులకు అచ్యుతాపురంలో ప్రజా సంఘాలు మద్దతు**

**అచ్చుతాపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** బల్క్ డ్రగ్స్ పార్కు రద్దు చేయాలంటూ నక్కపల్లి మండలంలో రాజయ్యపేట మత్స్యకారులు ఆందోళన చేయడం జరుగుతున్నాది మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అచ్చుతాపురం జంక్షన్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది సిఐటియు మండల కన్వీనర్ కే సో కే సోమునాయుడు మత్స్య కార్మిక సంఘం చేపలు తాతయ్య మాట్లాడుతూ బల్క్ డ్రగ్స్ పార్కు ద్వారా పొల్యూషన్ కంపెనీలు వస్తే సముద్రం తీర ప్రాంతంలో ఉన్న మత్స్య కార్మికులు జీవన భృతి జీవనమనుగాడా లేకుండా పోతుంది ప్రజలకి నష్టదాయకమైన కంపెనీలు పొల్యూషన్ కంపెనీలు కాకుండా వ్యవసాయం అనుసంధానమైన కంపెనీలు తీసుకురావాలి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఆందోళన చేస్తున్న ప్రజలతో చర్చలు జరిపించి పూర్తిగా పొల్యూషన్ కంపెనీలు రద్దు చేస్తున్నామని ప్రకటించాలి లేనియెడల చలో రాజయ్యపేట మత్స్యకారులను రైతులను ప్రజలను తరలి వస్తాం పర్యావరణాన్ని కాపాడుకుందాం ప్రజల్ని కాలుష్యం కోరల నుంచి విముక్తి కల్పించుకుందాం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మెరుగు రాజేష్ పి వెంకటేష్ ఏ వినయ్ కే అప్పలనాయుడు రాజేష్ ముత్యాలు అప్పలరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# 8వ రాష్ట్రయ పోషణ మహోత్సవం 2025

**– ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా.. ఎలమంచిలి నియోజకవర్గంలో గుర్రప్ప కళ్యాణ మండపంలో జరిగిన. 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం 2025 యలమంచిలి నియోజకవర్గం స్థాయి ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు, కార్యక్రమంలో పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చైర్ పర్సన్ పిల్ల కుమారి . ఎమ్మెల్యే మాట్లాడుతూ..మంచి ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలి. .ఆరోగ్యకరమైన అల్పాహారము అలవాటు చేయాలి. అయిష్టత చూపించకూడదు. పిల్లలను అతిగా తిననివ్వవద్దు. తినేటప్పుడు పరధ్యానం వినోదం మానిపించాలి శారీరక శ్రమ ఉండాలి మొదటి 1000 రోజులు శిశువు అభివృద్ధికి అత్యంత కీలకము, తల్లిపాలు ప్రాణాలను రక్షిస్తాయి గర్భిణీ స్త్రీల కోసం సమతుల్య ఆహారం.తీసుకోవాలి. నవజాత శిశు 0 నుండి 6 నెలలకు పిల్లల కోసం ప్రత్యేకంగా తల్లిపాలే ఇవ్వాలి. పుట్టిన గంటలోపు తల్లిపాలను ప్రారంభించాలి. శిశువు 6 నెలల నుండి 24 నెలలు కోసం అనుబంధ అనుబంధ ఆహారం ప్రారంభించాలి. ఆరు నెలల వయసులో మృదువైన అర్ధగణ ఆహారాన్ని ప్రారంభించాలి. వయసు పెరిగే కొద్దీ ఆహార పరిమాణం రకాలు పెంచుకుంటూ ఆహారం అందించాలి. ఈ కార్యక్రమంలో అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# పెదనందిపల్లిలో పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

**దేవరాపల్లి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం బుధవారం ఉప సర్పంచ్ గంగు నాయుడు ప్రారంభించారు. ఈ శిబిరంలో 100 కు పైగా పశువులను పరీక్ష చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భ కోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డి ఏ హెచ్ ఓ జిల్లా పశుసంవర్ధక అధికారి బి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఆడ దూడలు మాత్రమే పుట్టేటువంటి లింగ నిర్ధారణ వీర్యం అందుబాటులో ఉందని, గతంలో ఈ ఇంజెక్షన్ ధర రూ. 250/ – ఉండగా ఇప్పుడు కేవలం రూ.150/– మాత్రమే నని కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కె. కోటపాడు ఈ. దినేష్ కుమార్, జిల్లా



పశు గణాభివృద్ధి సంస్థ పశు వైద్యాధికారి సౌజన్య, ఎం. అలమండ పశు వైద్యాధికారిణి మంజూషా రాణి. , కొరువాడ వెటర్నరీ డాక్టర్ సింహాచలం నాయుడు, ఏ హెచ్ ఏలు రవీంద్ర, త్రినాథ్, సాయికుమార్, మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి లో ఎంఎల్ఎస్ పాయింట్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

**: జిల్లా సివిల్ సప్లై మేనేజర్ జయంతి**

**రావికమతం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** దేవరపల్లిలో మండల స్థాయి స్టాక్ పాయింట్ కు తహసీల్దార్ స్థలం కేటాయించారని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ పి జయంతి తెలిపారు. ఇక్కడ కోటి 11 లక్షలు నిర్మించిన స్టాక్ పాయింట్ ను ప్రారంభోత్సవానికి బుధవారం వచ్చిన ఆమె విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో రేషన్ డిపోలు వసతి గృహాలు , పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి, అంగన్వాడి కేంద్రాలకు ప్రతినెల 8200 టన్నులు బియ్యం అవసరమని తెలిపారు. ఈ బియ్యాన్ని జిల్లాలో 15 మండల స్థాయి స్టాక్ పాయింట్లు లలో నిల్వచేసి ఆయా డిపోలకు, వసతి గృహాలకు పంపుతామని చెప్పారు. ఇంతవరకు



సంస్థకు 8 స్టాక్ పాయింట్లకు సొంత భవనాలు ఉండగా తాజాగా రావికమతంలో 2500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల భవనాన్ని నిర్మించమన్నారు. కసింకోట పాయకరావుపేట.దేవరాపల్లిలో అద్దె భవనాలులలో స్టాక్ పాయింట్ లు కొనసాగుతున్నాయని వివరించారు . చోడవరం నర్సీపట్నంలలో మార్కెట్ కమిటీల భవనాలను, రోలుగుంట మాడుగుల లో మండల పరిషత్ భవనాలలోను స్టాక్ పాయింట్లు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి నెల స్టాక్ పాయింట్ కు కేటాయించిన రేషన్ సరుకులను 30వ తేదీ నాటికి చెర వేస్తున్నామన్నారు బియ్యం రవాణా చేసే వాహనాలు మార్గమధ్యలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రతి వాహనానికి జిపిఆర్ఎస్ తో కూడిన ట్రేస్ అండ్ ట్రాక్ పరికరం అమర్చమని తెలిపారు

# ఏఎంఏఎల్ కళాశాలలో అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుక

**అనకాపల్లి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుక బుధవారం ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని కలాం విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయ బాబు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరం వద్ద ఉన్న ధనుష్కోటి గ్రామంలో జన్మించారని, సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం చదివి, మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదివి డిఆర్డిఓలో, ఇస్రోలో వారి సేవలను అందించారని తెలిపారు. అంతేకాక భారత ప్రభుత్వంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రధానమంత్రికి ముఖ్య సలహాదారుగా ఉంటూ ప్రోఖ్రనులో అణు పరీక్షలు జరిపి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసిన మహానీయుడనీ, సాటిలైట్ లాంచింగ్ వెహికల్స్ తయారు చేయడంలోనూ, సైన్యానికి చిన్న హెలికాప్టర్స్ తయారు చేయడంలోనూ, పృథ్వి, అగ్ని వంటి మిస్సైల్స్ తయారు చేయడంలోనూ వారు ఎంతో ప్రఖ్యాతిగాంచారు. అందువలన వారికి మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా అనే పేరు కూడా స్థిరపడిందని, వారి గౌరవార్థం భారత ప్రభుత్వం పద్మ భూషణ్, పద్మ విభూషణ్, భారతరత్న బిరుదులను ఇచ్చి తగు రీతిగా గౌరవించిందని తెలియజేశారు. ఈ దేశానికి




11వ రాష్ట్రపతిగా అయన సేవలను అందించారని, పేదలకు అందుబాటులో ఉండేలా సోమరాజు అనే డాక్టర్ తో కలసి స్టంట్, మినీ కంప్యూటర్ గా పని చేసే ట్యాబ్ ను కూడా తయారు చేశారనీ, ఈ మహనీయుని జన్మదినాన్ని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా యుఎన్ఓ ప్రకటించిందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలాంని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థితికి ఎదగాలని, భారతదేశ సేవలకు ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్, సూపర్ ఇంటెండెంట్ పి అనురాధ, ఎన్ఎస్ఎస్ అధికారులు, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి విసిఐ విశిష్ట కృషి
ఆర్యవైశ్యుల అభ్యున్నతికి విసిఐ విశిష్ట కృషి

**- 52 సంక్షేమ పథకాల ద్వారా 20 కోట్లు ఖర్చులివి ఎన్ పి రామకృష్ణ**

**వి మాడుగుల, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతికి వారి సంక్షేమానికి విశిష్ట కృషి చేస్తున్నట్టు అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చెప్పారు. రెండు రోజుల ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మాడుగుల చీడికాడ మండలాల్లో వివిధ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతం కన్నా ఈ యాదాది అత్యధిక సంఖ్యలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొత్తం 52 కార్యక్రమాలు ఏడాది కొత్తగా తీసుకున్నమని చెప్పారు. దీని ద్వారా వీటి ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఎంతో లబ్ధి చేకూర్తుందని, నిరుద్యోగ యువకుల సౌకర్యం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళల కోసం కుట్టు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని చెప్పారు. వాసవి కుటుంబ సభ్యులు ఎవరైనా మృతిచెందితే తక్షణ సాయం కింద 25 వేల రూపాయలు, కుటుంబ సురక్ష పథకం కింద లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏం కోడూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వెల్కమ్ బోర్డు ఆవిష్కరించి పేదలకు వస్త్ర పంపిణీ చేపట్టరు.ఈ కార్యక్రమంలో క్లబ్బు పిఎస్పీలు మేడిశెట్టి రమణబాబు, పుట్ట వెంకటరావు, రావాల విష్ణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జంపిన వాసవి మాత ఆలయంలో కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తో కలిసి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆవిష్కరించారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వివాద రహితులని, దానధర్మాలకు ముందుంటారని, గ్రామంలో చిల్లర వర్తకాలు వారివేనని చెబుతూ, కూటమి ప్రభుత్వం కూడా ఆర్యవైశ్య సంఖ్యామానికి తగు కృషి చేస్తుందని చెప్పారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు కే గున్నయ్య శెట్టి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేదవారికి చీరలు



పంపిణీ చేశారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కే పూర్ణిమ, ఎంపీపీ టి వి రాజారాం, జిల్లా అధికారులు ఎస్ కన్నయ్య శెట్టి, పి మోహన్ రావు, అనబడే హరిబాబు, ఎన్ గున్నయ్య శెట్టి,ఏం అర్జునరావు,రీజనల్ చైర్మన్ పి నానాజీ,జోన్ చైర్మన్ పి మాధవి, ఆర్ సతీష్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ సన్యాసిరావు, పూప్పల రమేష్ పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అడ్డిపల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షున్ని, ఎమ్మెల్యేను, ఎంపీపీని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం వీరవల్లి రూరల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహాలను అంతర్జాతీయ అధ్యక్షులు రామకృష్ణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు బియ్యం పప్పులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ పిఎస్పీలు ఎస్ సత్యారావు, కే సాంబమూర్తి, కే శ్రీనివాసరావు ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చీడికాడ మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జి కొత్తపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలు అంతర్జాతీయ అధ్యక్షులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ జిల్లా గవర్నర్ కొల్లూరి పార్వతి (పూర్ణిమ) ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీను రీజన్ చైర్ పర్సన్ పుట్ట నానాజీ, జోన్ చైర్ పర్సన్ శ్రీనాథ్ అప్పారావు,డిస్ట్రిక్ ఆఫీసర్ పుట్ట మల్లికార్జున రావు, క్లబ్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట నాగేశ్వరరావు, సెక్రెటరీ కొట్టాడా ప్రసాద్, ట్రెజరర్ పుట్ట ఈశ్వరరావు,బి కొండలరావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కొరవడిన ఎరువులతో రైతుల ఇక్కట్లు

**అచ్యుతాపురం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** ఎరువులు కొరవడటంతో రైతులు ఇక్కట్లు అని ఇన్నీ కావు. మండలంలో తిమ్మరాజుపేట పీఏసీఎస్ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ సుమారు 300 మంది రైతులు యూరియా కోసం క్యూ లైన్ కట్టారు. కాల్లు పీకేలా రోజంతా కేంద్రం వద్ద పడి గాపులు కాసినా సగం మంది రైతులకు యూరియా అందక ఆవేదనతో వెనుతిరిగి వెల్లిపోయారు. ఎరువులు కూడా ఇవ్వని ప్రభుత్వం ఎందుకని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, అగ్రహారపు రాము, వెలగా రమణబాబు, ఎల్లపు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ పై అవగాహన సదస్సులో ఉపాధ్యాయుల భాగం కావాలి



**అనకాపల్లి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** జీఎస్టీ పన్నుల తగ్గింపుతో ధరలు తగ్గి ప్రజలకు కలిగిన లాభాలు, ఉపయోగాలను తల్లిదండ్రులు, విద్యార్థులకు వివరించాలని అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారులు శ్రీదేవి, కోటేశ్వరరావు కోరారు. అనకాపల్లిలో బుధవారం మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల జీఎస్టీ పన్నుల తగ్గింపుతో నిత్యవసర సరుకులు, నిత్యవసర వస్తువులు ధరలు చాలా వరకు తగ్గాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మంగా తీసుకొని దీనిని ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి నిర్వహిస్తున్న ప్రచారంలో మనం కూడా భాగస్వాములు కావాలన్నారు. అందరికీ అవగాహన కల్పించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల విద్యాశాఖ అధికారులు దివాకర్ రావు, శైలజ, విశ్రాంత ఎంఈఓ చిట్టిబాబు, సిసి. వై. వెంకటేశ్వరరావు, డిసి పెనుమత్స కృష్ణంరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నక్కా శ్రీనుబాబు, కొణతాల గణేష్, ఎం. ఉమామహేశ్వరరావు, సూరేష్, కిరీటి, గంటల క్రిష్ణ, ఆనంద్, సీఆర్పీల సంఘ నాయకులు సబ్బవరపు శంకర్రావు, వెంకటేశ్వరరావు, నీలవేణి, దేవి, రామ, లక్ష్మీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టనర్షిప్ సమ్మిట్ 2025 పోస్టర్ ఆవిష్కరణ



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** 2025 నవంబరు 14-15 తేదీలలో విశాఖపట్నంలో సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్టనర్షిప్ సమ్మిట్ 2025 సందర్భంగా పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వివిధ అంశాలపై నెల రోజుల పాటు నిర్వహించే "ఎపిఐఐసి %-% పార్టనర్షిప్ డ్రైవ్ " పోస్టరును జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి బుధవారం కలెక్టరు కార్యాలయంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి జోనల్ మేనేజరు ఎస్. నరశింహరావు, డి జెడ్ ఎం సూర్యనారాయణ, జనరల్ మేనేజరు ప్రసాదు పాల్గొన్నారు.

## తట్టబంధ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేత

**- ఈపీడీసీఎల్ ఆపరేషన్ ఈఈ అప్పారావు**

**రావికమతం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంధ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 17 శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని నర్సీపట్నం డివిజన్ ఈపీడీసీఎల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు బుధవారం తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు 24 గంటల విద్యుత్ సరఫరా కు అవసరమైన పనులు పూర్తి అయ్యాయన్నారు. ఇకపై వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ సరఫరా, గృహ వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ సరఫరాకు అవసరమైన పనులు అయిన బ్రేకర్ ను సబ్ స్టేషన్ లో అమర్చవలసి ఉందని ఈ ఈ తెలిపారు. దీనికోసం తట్టబంధ తో పాటు గుడ్డిప, గొంప, ఎల్ ఎన్ పురం తదితర గ్రామాలలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

**– విద్యార్థి వైద్యానికి ఆర్థిక భరోసా**

**– కృతజ్ఞతలు తెలియజేసిన తల్లిదండ్రులు**





**నరసన్నపేట, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** చదువు చెప్పడమే కాదు విద్యార్థుల బరువు బాధ్యతలను స్వీకరిస్తామంటూ ఉపాధ్యాయులు తమ దాతృత్వ గుణాన్ని ఇనుమడింపజేశారు. తమ పాఠశాల విద్యార్థికి వచ్చిన కష్టాన్ని తల ఓ చెయ్యి వేసి తీర్చేందుకు ప్రయత్నించారు. మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా అందించారు. ఇటీవల చిన్నారి విద్యార్థికి జరిగిన ప్రమాదం మేరకు వైద్య ఖర్చులకు కొంత సహాయం అందించారు. ఈదులవలస మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణకుమారి తెలియజేసిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆడుతూ పాడుతూ సరదాగా పాఠశాలకు వస్తూ ఈదులవలస ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న బొమ్మాలి జాన్ శామ్యూల్ దసరా సెలవులు సందర్భముగా తల్లిదండ్రులతో కలిసి స్కూటీ పై ఈదుల వలస నుండి మబగాం గ్రామానికి ప్రయాణిస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో తల్లిదండ్రులతో పాటు తీవ్రంగా గాయపడ్డాడు. కడుపులో పేగు కు కన్నం పడింది, ఆపరేషన్ చేయించేందుకు సుమారు రెండు లక్షల ఖర్చు అవుతుందని డాక్టర్ చెప్పడంతో ఆ పేద కుటుంబం పై పిడుగు పడింది. దిక్కు తోచనిస్థితికి ఆ కుటుంబ సభ్యులు చేరుకున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన ఈదుల వలస మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అరుణ కుమారి, విద్యార్థికి విద్యార్థి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తమ వంతు సహాయం అందించేందుకు సమాచారాన్ని ఉపాధ్యాయ వాట్సాప్ గ్రూపులో చేరవేశారు. స్పందించిన పోలాకి మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ నాయక్, శ్రీనివాసరెడ్డి తమ వంతు సహకారంతోపాటు అందరూ ఉపాధ్యాయుల నుండి సహకారము అందేటట్టుగా కృషి చేశారు. తలా కొంత సహాయం అందించి విద్యార్థికి ఆసరాగా నిలవాలని నిశ్చయించుకున్నారు. సుమారు 1,20,000 సేకరించి విద్యార్థి తల్లిదండ్రులకు బుధవారం వారి స్వగృహం వద్ద అందజేశారు. తమ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి తమను ఆదుకున్న ఉపాధ్యాయాలందరని ఆ కన్నీళ్లతో అభినందించారు. తమ కష్టాన్ని గుర్తించి సహాయము అందించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దాస్, మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి . అరుణ్ కుమారి, ఉపాధ్యాయ సంఘ నేతలు చింతాడ దిలీప్ కుమార్, చింతాడ ధర్మారావు, భావన మల్లేశ్వరరావు,పి. ఉమా భాస్కరరావు, దుంగ నరసింహారావు, పాగోటి రామచంద్రారావు, చమళ్ల వెంకటేశ్వరరావు, రువ్వ నర్సింహులు, ధనుంజయ్ రావు, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణమ్మ, దివ్య జ్యోతి, కామేశ్వరి, లావణ్య కుమారి, పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన



**నరసన్నపేట, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సిపిఆర్ అవగాహన కార్యక్రమాన్ని మాకివలస ఆయుర్వేద వైద్యులు వెలమల సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆపత్కాల సమయాలలో సిపిఆర్ విధానం వల్ల ప్రాణాలు నిలపవచ్చునని, ప్రతి విద్యార్థికి సిపిఆర్ నిర్వహణపై అవగాహన అవసరమని వైద్యులు సీతామహాలక్ష్మి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు, మాకి వలస వైద్యశాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శక్తి యాప్ తో అన్నివేళలా రక్షణ



**– ప్రతి మహిళా చరవాణిలో శక్తి తప్పనిసరి**

**శ్రీకాకుళం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హెూమ్ మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం, శ్రీకాకుళం సూపరెండెంట్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ పై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండడమే కాకుండా తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని శక్తి టీం టు ఇన్చార్జ్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ మరియు పిసి మోహన్రావు లు అన్నారు శక్తి యాప్ పై అవగాహనలో భాగంగా ఈరోజు ఆమదాలవలస మండలం గోపీనగరం లో గల భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ గారి సమక్షం లో,సుమారు 100 మంది పిల్లలు మరియు50 మంది మహిళటీచర్స్ లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయడం దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై మరియు పిల్లలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వాటిని నివారించాలని దానికోసం ఈ యాప్ తప్పనిసరిగా మీ సెల్ ఫోన్ లో ఉండాలని అలాగే సమాజంలో ఆన్లైన్ మోసగాళ్లు ఎక్కువయ్యారని గిఫ్టులు పేరుతో లాటరీ పేరుతో మిమ్మల్ని నమ్మబలికి మీ ఫోన్ కి వచ్చే ఓటీపీలు చెప్పమంటూ ,బ్యాంకు అధికారులము అంటూ మోసగించేందుకు, మీ ఖాతాల్లో ఉన్న నగదు దోచుకునేందుకు తప్పుడు ఫోన్లు రావడంపై జాగ్రత్త వహించాలని సూచించారు ఎటువంటి ఓటీపీలు ఎవరికి చెప్పరాదని చెప్పారు . మరికొందరు ఆన్లైన్ మోసగాళ్లు బంధువులు జైల్లో ఉన్నారని, ఏసీబీ వాళ్ళమంటూ ఫోన్ చేసి బెదిరించి డబ్బులు చెల్లిస్తే విడిచిపెడతామంటూ ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని,అలాగే అనవసరమైన వెబ్సైట్లు , లింక్స్ క్లిక్ చేయవద్దని అవగాహన కల్పించారు మత్తు పదార్థాలు గంజాయి, గుట్కా వంటి మత్తు పానీయాలు జోలికి యూత్ వెళ్లరాదని హెచ్చరించారు వాటి వల్ల అనేక రకమైన అనర్థాలు వస్తాయని అవగాహన కల్పించారు అలాగే మీరు మీ గ్రామ పరిధిలో ఎటువంటి అవాంఛిత సంఘటనలు, ఇల్లీగల్ ఆక్టివిటీస్ జరిగిన తక్షణమే ఈ శక్తియాప్ ద్వారా గాని, వన్ వన్ టు ద్వారా గాని పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా ఆ స్కూల్ మహిళటీచర్స్ లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి టోల్ ఫ్రీ నెంబర్స్ 112, 10 98, 181, 19 30 ,1972, 101 వంటి అత్యాసర నెంబర్లు పిల్లలకు తెలియజేశారు మహిళలు,పిల్లలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు పై నెంబర్లకు ఫోన్ చేస్తే బాధితులు ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు రక్షణ కల్పిస్తారని తెలియజేశారు అలాగే బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని అటువంటి వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని తెలియజేశారు తప్పిపోయిన వారి సమాచారం అలాగే మానవ అక్రమ రవాణా జరిగితే సంబంధిత వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ సందర్భంగా శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు ఈ శక్తి యాప్ ఆవశ్యకత గూర్చి విపులంగా తెలియజేసి మహిళలకు,పిల్లలకు రక్షణగా ఈ యాప్ ఉంటుందని అందరూ వినియోగించుకోవాలని క్లుప్తంగా తెలియజేశారు.

# పుస్తులతాడు చోరీ



**నంతబొమ్మాళి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో బోరుభద్ర గ్రామానికి చెందిన మార్పు అప్పన్నమ్మ రెండు తులాల బంగారం పూస్తులతాడు చోరీ జరిగిందని సంతబొమ్మాళి ఎస్.ఐ.వై. సింహచలం తెలిపారు. బుధవారం ఉదయం అప్పన్నమ్మ తన కన్నవారి ఇళ్ళయిన మండలంలో నగిరి పెంట కు వెళ్ళింది. తిరిగి పది గంటలు సమయంలో బోరుభద్ర వచ్చేందుకు నగిరిపెంట జంక్షన్ వద్ద వేచి ఉన్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో పుస్తెలతాడు తెంపి పారిపోయారని ఆయన తెలిపారు.. ఆమె ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్.ఐ సింహాచలం తెలిపారు.

# ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో అనకాపల్లికి పతకం

**– మండల పరిషత్తు కార్యాలయ పరిపాలన అధికారి రాము ప్రతిభ**



**అనకాపల్లి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** హాంకాంగ్లో జరుగుతున్న ఏషియన్ ఛాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనకాపల్లి మండల పరిషత్తు కార్యాలయ పరిపాలన అధికారి రాము ప్రతిభ చాటి పతకం అందుకు న్నారు. 120 కేజీల విభాగంలో 125 కేజీల బరువు ఎత్తి రెండో స్థానంలో నిలిచారు. అనంతరం అనకాపల్లి విచ్చేసిన ఈ సందర్భంగా ఎంపీపీ గొర్లి సూరిబాబు కార్యాలయంలో దశ్శాలువ వేసి సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, సిబ్బంది అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# 'కిస్నా డైమండ్స్, గోల్డ్ జ్యువెలరీ' షోరూం ప్రారంభం



**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** డైమండ్స్, గోల్డ్ జ్యువెలరీలో ఎంతో ప్రసిద్ధి చెందిన 'కిస్నా డైమండ్స్, గోల్డ్ జ్యువెలరీ' తన షోరూంను ఆర్టీసీ కాంప్లెక్స్ దరి సంపత్ వినాయక గుడి ఎదురుగా బుధవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా హరి కృష్ణ గ్రూప్ కిస్నా డైమండ్స్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఘన శ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ హరి కృష్ణ గ్రూపునకు చెందిన కిస్నా 2005 నుంచి ప్రసిద్ధ ఆభరణాల బ్రాండ్ అన్నారు. దేశవ్యాప్తంగా రిటైలర్లకు విస్తృతంగా డైమండ్స్ పంపిణీ చేస్తూ దేశంలోనే అతి పెద్ద డైమండ్ జ్యువెలరీ బ్రాండ్గా నిలిచామన్నారు. 1992వ సంవత్సరంలో మొదటి స్టోర్ను సిలిగురిలో ప్రారంభించిన తర్వాత హైదరాబాద్, హిస్సార్, ఆయోధ్య, బరేలీ, రాయ్పూర్, ఢిల్లీ, ముంబై, జమ్ములో ప్రారంభించామన్నారు. వినియోగదారులకు సర్టిఫైడ్ ఆభరణాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 102 షోరూమ్‌లు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొదటిది గాజువాక, రెండోది శ్రీకాకుళం, మూడోది విజయవాడ, నాలుగోది ఇదన్నారు.

# గూగుల్ రాక..ఉత్తరాంధ్ర జోష్

• ఒప్పంద పత్రాలపై సంతకం • ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత కేరింత..!! • మంత్రి నారా లోకేష్ కృషి భేష్!! • శ్రీకాకుళంలో బాణసంచా కాల్చి సంబరాలు • అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్ • ఉత్తరాంధ్ర జోష్‌లిగూగుల్ అడుగుతో విశాఖలో టెక్ విప్లవంలి • శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయబోతున్న సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎం ఓ యు కుదుర్చుకొని ఒప్పంద పత్రాలపై ఢిల్లీలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మంగళవారం సంతకాలు చేశారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలోశ్రీకాకుళంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇప్పటివరకు సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుంది.విశాఖ ఏఐ సిటీగా మారితే, ఆంధ్రప్రదేశ్ దేశానికి డిజిటల్ ఇండియాలో మార్గదర్శకంగా నిలుస్తుంది.సాంకేతిక రంగం ఒక రాష్ట్ర భవిష్యత్తును ఎలా మార్చగలదో హైదరాబాద్ ముఖ్య ఉదాహరణ. చంద్రబాబు దూరదృష్టితో, మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్కు తీసుకురావడంతో హైదరాబాద్ అభివృద్ధికి ఒక గేమ్ చేంజర్ మారింది. రాష్ట్ర ఆర్థిక రూపురేఖలు మారిపోయాయి.మైక్రోసాఫ్ట్ వచ్చిన తర్వాత అక్కడి యువతకు ఉద్యోగాలు వచ్చాయి, ఐటీ కంపెనీలు రావడంతో టెక్ రంగానికి మార్గదర్శిగా హైదరాబాద్ నిలిచింది. దీంతో హైదరాబాద్ "సైబరాబాద్" గా మారింది.గూగుల్ సంస్థ విశాఖలో రూ.87,500 కోట్ల పెట్టుబడి పెట్టి సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించబోతోంది. ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా మరనుంది.సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గారు ఆర్థిక దూరదృష్టితో, పారదర్శక విధానాలతో వివిధ రాష్ట్రాలు, సింగపూర్, అమెరికా వంటి వివిధ దేశాల్లో పర్యటించి పెట్టుబడిదారులకు నమ్మకం కల్పిస్తున్నారు. స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవవనరులు అందుబాటులో ఉండడంతో రాష్ట్రానికి టెక్ దిగ్గజాలు వస్తున్నాయి. భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తుంది.గూగుల్ రాకతో మరెన్నో ఐటీ, టెక్, ఏఐ కంపెనీలు కూడా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కట్టనున్నాయి.విశాఖలో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, ఏఐ స్టార్టప్లు పెద్ద ఎత్తున వస్తాయి. ఉద్యోగాలు పెరుగుతాయి, స్థానిక వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, రవాణా, విద్యుత్ ఊపందుకుంటాయి. వంటి రంగాలు అంతా గూగుల్ లాంటి కంపెనీ రావడం అంటే మన పిల్లలకు ప్రపంచస్థాయి అవకాశాలు వస్తున్నట్లే హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుంది. పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదు.నాడు ఐటీ రంగానికి హైదరాబాద్ మార్గదర్శిగా ఎలా నిలిపారో.. నేడు ఏఐ, డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శిగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలపనున్నారు. గత ఐదేళ్ల ఎటువంటి ఐటీ కంపెనీని ఏపీలో ఏర్పాటు చేయలేదు. నేడు ఐటీ రంగం విస్తరణకు విశాఖ సాగర తీరంలో డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపనతో అంకురార్పణ జరిగింది. ఏపీ యువతకు ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారు.ఐటీ పాలసీ ద్వారా కీలక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం ద్వారానే విశాఖకు నేడు గూగుల్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి.రాష్ట్రంలో వేగంగా నిర్ణయాలు తీసుకునే సీఎం చంద్రబాబు పాలన ఉండటంతోనే... జాతీయ స్థాయిలో కొత్తగా ఏ కార్యక్రమం ప్రారంభించినా మొదట ఏపీకి వెళ్లాలని ప్రధాని మోదీ సూచించారని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు.

## ఇ నెల 27న ఏలూరులో ఫ్యాన్షనర్ల సమావేశం

**విశాఖపట్నం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా కార్యవర్గ సమావేశం ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు జిల్లా పరిషత్ ప్రాంగణంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ షేక్ రియాజ్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి యూ.కూర్మారావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణ కుమార్,డి.ఎస్.కె.ప్రకాష్,వి.వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ,బాపిరాజు తదితర సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో ఈదిగువ అంశాలపై చర్చించారు.ఈనెల 27న ఏలూరులో జరిగే రాష్ట్ర సభ సమావేశానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరు కావాలని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాన్షనర్లకు చెల్లించవలసిన మెడికల్ రీయింబర్స్మెంట్, తదితర అన్ని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యువిటీ,కమ్యుటేషన్ ఇతర ఫ్యాషనరీ బెనిఫిట్స్ అన్నీ తక్షణమే విడుదల చేయాలి. కొత్త పీఆర్సీ ని ఏర్పాటు చేసి, తక్షణమే ఐ.ఆర్. ప్రకటించాలి. పెండింగ్ డి.ఏ.మరియు డి.ఆర్. బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

## జనవాణి ద్వారా సమస్యలు పరిష్కారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



అచ్యుతాపురం అక్టోబర్ 15 మేజర్ న్యూస్..ఎలమంచిలి, నియోజకవర్గ ..ప్రజలు తమ సమస్యలను ప్రతి బుధవారం నిర్వహిస్తున్న జనవాని ద్వారా పరిష్కార మార్గం సుమగం అవుతుందని శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం నాడు జిల్లా పరిషత్ అతిథి భవనంలో గల ఎమ్మెల్యే ఛాంబర్ లో ప్రజా సమస్యల వినతలను స్వీకరించారు. అన్ని శాఖల అధికారులు అక్కడే ఉండడంతో కొన్ని సమస్యలు అక్కడే పరిష్కరించగా కొన్ని దర్యాప్తు చేయవలసినవి సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. దీనితో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారు జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**- భూమి పూజ లతో సుడి గాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే రాజు**

**రావికమతం, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, భూమి పూజలతో చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు.. గుడ్డి గ్రామానికి చెందిన మైనింగ్ కంపెనీ విరాళంగా ఇచ్చిన 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి



భూమి పూజ చేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన మినీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఒక కోటి 11 లక్షల రూపాయలు నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సివిల్ సప్లై స్టాక్ పాయింట్ ను ప్రారంభించారు. 20 లక్షల రూపాయలు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో అసంపూర్తిగా ఉన్న మేడివాడ కళ్యాణమండపం మరమత్తు పనులను పునః ప్రారంభించారు. అంతకుముందు 24 మంది పక్క గృహ లబ్ధిదారులకు మంజూరైన సీలింగ్ ఫ్యాన్లు, ఎల్ఈడి బల్బులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా రాజు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, తాజా మాజీ పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు, సూపర్ సర్పంచ్ గంజి మోది నాయుడు సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, ఎండిటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ గూగుల్ ఉత్తరాంధ్రాకు వెలుగుల్



**నరసన్నపేట, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** వైజాగ్ కు గూగుల్ ఉత్తరాంధ్రాకు వెలుగులు అని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి సర్కార్ కృతనిశ్చయానికి తార్కాణమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వేగవంత వేగవంత అభివృద్ధికి కూటమి సర్కార్ చేయూతనందించిందని, అందుకే ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గ నాయకులంతా పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 15, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి బుధవారం సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అధికారి రామకృష్ణ మాట్లాడుతూ భారత రాష్ట్రపతికి ముందురక్షణ,పరిశోధనఅభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్షనా పరిశోధనా సంస్థ ఇస్రోలో పనిచేసే క్షిపణ శాస్త్రవేత్తగా ఎన్నో సేవలు చేశారని నేటి విద్యార్థులు, యువత అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ఎల్ బాబురావు కేశవరావు , పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీచ్ లో ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ ర్యాలీ

భీమునిపట్నం, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ : స్థానిక ఎస్వీ ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్మెంట్ జీఎస్టీ ( స్టేట్ టాక్స్) ఆధ్వర్యంలో భీమిలి బీచ్ ప్రాంతంలో ఎస్వీఎల్ ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే బుధవారం ఫ్లాష్ మాబ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భీమిలి బీచ్ లోగల జీఎస్టీ 2.0 పై సైకత శిల్పాన్ని ప్రదర్శించి, కరపత్రాలు పంపిణీ చేసి సందర్శకులను, ప్రజలను జీఎస్టీ పై చైతన్య పరిచారు. ఈ కార్యక్రమానికి కమర్షియల్ టాక్సెస్ జీఎస్టీ (స్టేట్ టాక్స్) డిపార్ట్మెంట్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఉమాశంకర్, సిబ్బంది, స్థానిక ఎస్వీ ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్, టూరిజం డిపార్ట్మెంట్ నోడల్ ఆఫీసర్ జీఎస్టీ ప్రోగ్రాం కే.అశోక్ హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జీఎస్టీ ప్రోగ్రాం కన్వీనర్ డా. బి . సహదేవుడు, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎస్. అప్పలనాయుడు, సురగాలి శ్రీను ఎన్సిసి కేర్ టేకర్ వై. వెంకట్రావు, ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ బి.ప్రసాద్ రావు కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.